నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
సోమవారం | డిసెంబర్ 02. 2024 | www.navatelangana.com

1

రోడ్డు ప్రమాదంలో యువ రైతు మృతి

నవ తెలంగాణ- మిడ్జిల్



రోడ్డు ప్రమాదంలో యువరైతు మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలంలోని వాడియాల గ్రామ శివారులోని ఆదివారం చోటుచేసుకున్నది.ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపిని వివరాల ప్రకారం మండలంలోని దోనూర్ గ్రామానికి చెందిన శివకుమార్(33). తన వ్యవసాయ పనుల నిమిత్తం మిడ్జిల్ కు వచ్చి పనులు ముగించుకొని మిడ్జిల్ నుండి దోనూరుకి వెళ్తుండగా, జడ్చర్ల నుండి కల్వకుర్తి వస్తున్న లారీ బైకును ఢీకొట్టింది. శివకుమార్ అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యాసరచన పోటీల్లో ఇప్పటూర్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నవాబ్ పేట



నవాబ్‌పేట మండల స్థాయిలో నిర్వహించిన ఉపన్యాస పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇప్పటూరు విద్యార్థులు బి ఆనంది, ఇంగ్లీష్ మీడియంలో యోగేష్ తెలుగు మీడియంలో ప్రథమ స్థానంలో నిలిచారని ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయుడు రామకృష్ణ తెలిపారు.వ్యాసరచన పోటీలలో, బి ఆనంది ప్రథమ స్థానంలో, కీర్తన మూడో స్థానంలో నిలిచారన్నారు. మొత్తం తమ పాఠశాలకు పాఠశాల విద్యార్థులకు నాలుగు బహుమతులు(ప్రైజెస్) బహుమతులు సాధించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఎంఈఓ నాగ్య నాయక్ పాఠశాల యాజమాన్యం గ్రామ పెద్దలు నాయకులు అభినందించారు.

రైతు భరోసా లేనట్లేనా..?

- సభలో ఊసెత్తని సీఎం రేవంత్‌రెడ్డి
- రుణమాఫి ప్రకటనతోనే చెల్లు
- వరికి బోనస్‌తోనే సరి
- మిగితా పంటలకు మద్ధతు ధరపై గందరగోళం

ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు ప్రభుత్వం బోనస్ ప్రకటించి బరోసా ఇవ్వకపోవడంతో రైతాంగంలో అయోమయం నెలకొన్నది. గత ప్రభుత్వం మాధిరిగానే రైతు భరోసాతో ఆర్థికంగా లాభపడుదామనుకున్న రైతాంగంపై ప్రభుత్వం విధానాలు పిడుగు పాటుగా పరిణమించింది. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం అమిస్తాపూర్‌లో రైతు పండగ ముగింపు సంభరాలలో భాగంగా సీఎం రైతు బోనస్‌పై ఊసెత్తెకపోవడం రైతాంగంలో ఆందోళన మొదలయ్యింది. రైతుపండగకు ముందే రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్వింటాళ్లు వరి ధాన్యానికి రూ.500లు బోనస్ ఇవ్వడం రైతాంగానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తేల్చి చెప్పడం రైతులను ఆలోచనలో పడేసింది. గత ప్రభుత్వం మాదిరిగానే సాగు చేయకుండా రైతు బందు వస్తుందని ఆశించిన రైతాంగం కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆశానిరాశగా మారింది. రైతు ప్రభుత్వం అంటూ చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు రైతు బందు ఇవ్వకపోవడంపై పెద్దఎత్తున విమర్శలు వస్తున్నప్పటికీ బోనస్‌తోనే సరిపుచ్చాలని చూడడం. ప్రభుత్వ విధానంగా మారిందని పలు రైతు సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

శాస్త్రీయ ఆలోచనలకు అనుగుణంగా రైతుకు బోనస్ ఎంతో ప్రయోజన కారంగా ఉంటుందని రైతులు తెలిపారు. ఈ విషయాలను విడమర్చి చెప్పడానికే గత నెల 28 నుంచి వరకు రైతు పండగ పేరుతో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఆధునికి శాస్త్రీయ సాకేతిక సహాయంతో ఎక్కువ దిగుబడి సాధించి ఎక్కువ లబ్ధిపొందే విధంగా రైతులను చైతన్యం చేయాలనే లక్ష్యంగా రైతు పండగ కొనసాగింది. వాస్తవానికి గత ప్రభుత్వం రైతు బందుగా ఎకరాకు రెండు విడుతలుగా రూ.10 వేలు రైతు ఖాతాలో జమచేసేవారు. ఏడాది కాలంగా కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ ఒరవడిని కొనసాగించకుండా వరి పంటకు క్వింటాలకు రూ. 500 లు బోనస్ ప్రకటించింది. ఎకరాకు మంచి దిగుబడి వస్తే... సుమారు 20 క్వింటాళ్ల వరి దాన్యం దిగుబడి వస్తోంది. ఈ రకంగా చూస్తే...ఎకరా పొలం ఉన్న రైతుకు రూ. 10 వేలు బోనస్ తన ఖాతాలో పడుతుంది. ఇది ఒక రకంగా చూస్తె చిన్న సన్న కారు రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉందని వ్యవసాయ రంగ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అదే 10 ఎకరాలు ఉంటే లక్ష బోనస్ వస్తుందని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఇరకంగా చూస్తే.. రైతు బందు కుంటే కాంగ్రెస్ అందించే బోనస్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలుస్తోంది.

మిగితా పంటల సంగతేంటి

జిల్లాలో వరితో పాటు పత్తి, వేరుశనగ,ఆముదం,మొక్కజొన్న మిరపతో





పాటు చెరుకు ఉద్యాన వనపంటలు చిరుదాన్యాలు కూరగాయలు సైతం సాగు చేస్తారు. ఒక వరి రైతుకు మాత్రమే బోనస్ వర్తిచండంతో మిగితా పంటలను సాగుచేసే రైతుల పరిస్థితి ఎంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 16,02,666 ఎకరాలు సాధారణ సాగు కాగా 20 లక్షలు సాగవుతోంది. 700191 మంది రైతులు ఉన్నారు. ఇందులో వరి ఏటా 6 లక్షల ఎకరాలకు సాగవుతోంది. మిగాతా భూమిలో పత్తి, మిర్చి, ఆముదం, వేరుశనగ పంటలు సాగవుతాయి. ఇందులో ఒక వరిపంటకే బోనస్ ఇస్తే... జిల్లాలో అత్యధికంగా సాగు చేసే ఇతర పంటల సంగతేంటని పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. వరి బోనస్‌తో పాటు ఇతర పంటలకు సైతం మద్దతు ధరతో పాటు బోనస్ వంటి విధానాలు అమలు చేయాలని రైతులు కోరుతున్నారు.

శాస్త్రీయ పద్ధతిలో రైతు సంక్షేమ పథకాలు అమలు చేయాలి



రైతు సంక్షేమ పథకాల అమలును శాస్త్రీయ పద్దతిలో అమలు చేయాలి. వరిసాగు చేసే రైతులకు బోనస్ ఇచ్చి మిగితా పంటలకు బోనస్ ఇవ్వకపోతే ఎలా రాష్ట్రంలో వరి కంటే ఇతర పంటలే అధికంగా సాగు చేస్తున్నారు. గతంలో రైతు బందు ప్రతి పంటకు ఇచ్చేవారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమంలో కోతలు తప్ప ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదనే విమర్శలు న్నాయి. ఇప్పటికైనా రైతు భరోసా అమలు చేయాలి.

ఎ. రాములు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్



రైతు సభతో మూసుకుపోయిన ప్రతిపక్షాల నోర్లు

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్
- ప్రజా ప్రభుత్వంలో అందరికీ ప్రశ్నించే హక్కు
- రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 3 రోజులపాటు రైతుల పండుగ సభతో రైతుల సమస్యలపై గగ్గోలు పెట్టే ప్రతిపక్షాల నోరులు మూసుకుపోయినాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడినారు. రైతు సభను విజయవంతం చేసిన అధికార యంత్రంగానికి పార్టీ అనుబంధ సంఘాల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మా ప్రభుత్వ ఏడాదిపాలనకు ప్రజల మద్దతు ఉందని తేలిపోయిందన్నారు. మేము అనుకున్న దాని కన్నా స్వచ్ఛందంగా రైతులు ఎక్కువ సంఖ్యలో తరలివచ్చి ఈ సభను విజయవంతం చేశారని తెలిపారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పనులు పూర్తి చేసేందుకు మంత్రుల సమక్షంలో మన జిల్లా ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతి ఏడాదికి 20 లక్షల కోట్లు తెచ్చి 5 సంవత్సరాలలో లక్ష కోట్లతో అన్ని పనులు పూర్తి చేస్తానని చెప్పడం ఈ జిల్లా ప్రజలకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. టీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, హరీష్ రావు ఇప్పటికి జరుగుతున్న అభివృద్ధి తప్పుడు ప్రచారం చేసేందుకే సాయశక్తులకు కృషి చేస్తున్నారన్నారు. మీ 10 సంవత్సరాల పాలనలో ఎందుకు ఇక్కడి ప్రాజెక్టులు పూర్తి చేయలేకపోయారని ఆయన ప్రశ్నించారు. మీరు అభివృద్ధి చేసి ఉంటే గత ఎన్నికల్లో 12 మంది శాసనసభ్యులు ప్రజలు ఎందుకు ఓడిస్తారని వారు ప్రశ్నించారు.ఒబెద్దుల కొత్వాల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక సామాజిక విప్లవకారుడిగా ఆయన అభివర్ణించారు సొంత నియోజకవర్గంలో ప్రజలు వద్దనందుకే ఫార్మసిస్ట్ కంపెనీల భూసేకరణ రద్దు చేశారని తెలిపారు.ఇది ప్రజా ప్రభుత్వమని ఇక్కడ అందరికీ ప్రశ్నించే హక్కు ఉంటుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బేకరీ అనిత మధుసూదన్ రెడ్డి, మత్స్య సహకార సంఘం చైర్మన్ అధ్యక్షులు గంజి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉమ్మడి బాలానగర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గ ప్రమాణ స్వీకారం

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



నవ తెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండలం ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉమ్మడి బాలనగర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం. సోమవారం ఉంటుందని కాంగ్రెస్ మండల నాయకులు తెలిపారు. కార్యక్రమానికి కాంగ్రెస్ మండల నాయకులు, రైతులు, కార్యకర్తలు, మహిళా విభాగం యువజన నాయకులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుమ్మాల వెంకటేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.

విద్యార్థులకు నాణ్యమైన విధ్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎంఈఓ



నవతెలంగాణ- రాజాపూర్

విద్యార్థులకు నాణ్యమైన విద్యాను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఈఓ సుధాకర్ అన్నారు.ఆదివారం రాజాపూర్ మండల స్థాయి విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఎంఈఓ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.వ్యాసరచన,ఉపన్యాస పోటీలను పునరుత్పాదక ఇంధన వనరుల అంశంపై నిర్వహించారు.మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు సోమవారం జిల్లా స్థాయిలోను పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మండల స్థాయి వ్యాసరచన పోటీలో ఆంగ్ల మాధ్యమంలో నుండి మొదటి స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజాపూర్ విద్యార్థి సభవాట్ వినోద్ నాయక్,రెండో స్థానం తిర్మలాపూర్ పాఠశాల విద్యార్థి నవ్యశ్రీ, తెలుగు మీడియం ఉండి రంగారెడ్డి గూడ పాఠశాల విద్యార్థి గీత,రెండవ స్థానం రాజాపూర్ పాఠశాల విద్యార్థి విజయ,ఉపన్యాస పోటీల్లో మొదటి స్థానం సాధించారని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఓంకుమారి ,కేజీబీవీ లో రెండవ స్థానంలో గీతికా తెలుగు మీడియం నుంచి రంగారెడ్డి గూడ వేణు,తిర్మలాపూర్ నుంచి పవని ఎంపికైయ్యారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఓ సుధాకర్ ,ఉపాధ్యాయులు హనుమప్ప, హనుమంత్, సరళ,సరోజ,భాగ్యలక్ష్మి,సతీష్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగిన ఉచిత భోజనం

నవతెలంగాణ- నవాబ్ పేట



నవాబుపేట మండల కేంద్రానికి సంత కొరకు (అంగడి) చుట్టుముట్టు గ్రామాల నుండి వచ్చే ప్రజల కొరకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత భోజనం విజయ వంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో జేకే ట్రస్ట్ డైరెక్టర్లు నర్సింహ చారి, నవాబు పేట వ్యాపార సంఘం అధ్యక్షులు సుధాకర్ చారి,సీనియర్ కాంగ్రెస్ లీడర్ ప్రొద్దుటూరు నరసింహులు గుప్త, నవాబుపేట మండల కాంగ్రెస్ మాజీ ప్రచార కార్యదర్శి నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పుట్టిఆంజనేయులు, మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వెంకటాచారి, శ్రీనివాస చారి, సత్యం చారి, శేఖరాచారి, గణేష్ చారి, కమ్మరి కేశవులు చారి, సత్యనారాయణ చారి, నరేష్ చారి, మురళి చారి,రవి చారి,జంగమయ్యపల్లి ,సంతోష్ చారి,ట్రస్ట్ ఆఫీస్ ఇంచార్జి నాగలింగం, ప్రచార కార్యదర్శులు రఘు జోగు చందు పాల్గొన్నారు.

ఉద్యమకారులను పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వం

- జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు గంజి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తొలి,దశ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులను గత పది సంవత్సరాల టీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకో లేదని జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు ఆరోపించారు.ఆదివారం మలిదశ ఉద్యమకారుడు కానిస్టేబుల్ 15వ వర్ధంతిని శ్రీనివాస కాలనీలోని ముదిరాజ్ భవన్ ఆవరణంలో నిర్వహించారు. మళ్లీ దశ ఉద్యమంలో అనేకమంది విద్యార్థులు చనిపోవడం ఉద్యమం తీవ్రస్థాయికి చేరిన ప్రభుత్వాలనుంచి స్పందన రాకపోవడంతో విధిలో ఉన్న కానిస్టేబుల్ కిష్టయ్య జై తెలంగాణ అంటూ తన చేతిలోని రివాల్వారు తీసుకొని ఆత్మార్పణ చేసుకున్నారని గుర్తు చేశారు. అక్కడి నుంచి ఉద్యమం తీవ్రస్థాయికి చేరి చివరికి ప్రత్యేక రాష్ట్ర ప్రకటన చేయవలసి వచ్చిందని వారు అన్నారు. ఉద్యమకారులు ప్రాణ త్యాగాలు చేసిన తెలంగాణలో గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడ ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇవ్వలేదని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యమకారులను గుర్తిస్తూ వారి తగ్గ గౌరవం ఇస్తూ వారి కుటుంబాలను కూడా గౌరవిస్తుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వమే కానిస్టేబుల్ కిష్టయ్య విగ్రహం ఏర్పాటు చేసి అధికారికంగా వర్ధంతి నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ విలేకరుల సమావేశంలో ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షులు మనోహర్,బాలప్ప,ఆంజనేయులు, నరసింహులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కృష్ణయ్య మరణం తెలంగాణ ఏర్పాటుకు దిక్సూచి

- ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు రవికుమార్

మిడ్జిల్ : కానిస్టేబుల్ కృష్ణయ్య ముదిరాజు మరణం ద్వారానే రాష్ట్ర ఏర్పాటు బీజం పడిందని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు రవికుమార్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వాడియాల్ స్టేజి దగ్గర మహేందర్ నాథ్ విగ్రహం దగ్గర పోలీస్ కృష్ణయ్య చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యక మంలో మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, నాయకులు వెంకటయ్య, చిన్న భీమయ్య, మహేష్ ,ఆనంద్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



సామాజిక చైతన్యంతోనే సాహిత్యం సుసంపన్నం

- ప్రసిద్ధ రచయిత డాక్టర్ నాగేశ్వరం శంకరం
- ఉత్సాహంగా తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కవులు,రచయితల్లో సామాజిక అస్తిత్వ చైతన్యం ఉంటేనే వారు వెలువరించే సాహిత్యం సుసంపన్న మవుతుందని ప్రసిద్ధ రచయిత, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా.నాళేశ్వరం శంకరం అభిప్రాయపడ్డారు.తెలంగాణ సాహితి మహబూబ్ నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వాగ్దేవి జూనియర్ కళాశాలలో జరిగిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. "సాహిత్యం- సమాజం" అనే అంశంపై సుదీ ర్ఘంగా ఉపన్యసించారు. సాహిత్యంలో పాటకు ప్రత్యేక స్థానం ఉందని.. ఉద్యమకారుని పాట సమాజాన్ని చైతన్యవంతం చేస్తే.. సినీ పాటలు వినోదాన్ని మాత్రమే కలిగించి ప్రజల జేబులని గుల్ల చేస్తాయని అన్నారు. ప్రస్తుతం దేశం కుంపట్లో ఉందని, సాహితీవేత్తలు తమ గుండె గొంతుకలో సమాజం కోసం కొట్లాడి వారిని మేల్కొల్పాలని ఆయన సూచించారు. సాహితీవేత్తలు కేవలం కవితల వరకే పరిమితం కాకుండా వివిధ సాహిత్య ప్రక్రియల్లో విశ్లేషణాత్మక, వివరణాత్మక అంశాలతో సాహిత్య సేద్యాన్ని సుసంపన్నం చేయాలని తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్ధన ఉపాధ్యక్షులు అనంతోజు మోహనకృష్ణ తదితర వక్తలు సూచించారు.ప్రసిద్ధ గజల్ కవి వెంకటేశ్వర శర్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ సాహితి మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పోలు యాదయ్య కార్యదర్శి నివేదికను చదవగా, నాగర్ కర్నూల్ జిల్లా నివేదికను డా.భానుచందర్ చదివి వినిపించారు. కవి సమ్మేళనానికి ప్రముఖ కవి కె.లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షత వహించగా, తెలంగాణ సాహితి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ వహీద్ ఖాన్ నిర్వహించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన 45 మంది కవులు వివిధ సామాజిక అంశాలపై రామ రచించిన కవిత్వాన్ని కవి సమ్మేళనంలో వినిపించి, ఆహూతులను అలరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కాజా మైనద్దీన్ కొప్పుల్ యాదయ్య కార్యదర్శులు కాళిదాసు, ప్రమోద్ కుమార్, వనపర్తి జిల్లా తెలంగాణ సాహితీ కార్యదర్శి రాజారాం ప్రకాష్ ప్రముఖ విద్యావేత్తలు సురభి జగపతిరావు, భాస్కరయ్య, ప్రసిద్ధ కవులు పొద్దుటూరు ఎల్లారెడ్డి, వెన్నెల సత్యం, వైద్యం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధి కార్యాలయం

నాడు కిటకిట నేడు వెలవెల

- నాడు నీటి కోసం కాలి బిందెలతో ధర్నాలు
- విద్యుత్ కోసం నిర్బంధించేవారు
- పెన్షన్ల కోసం చెప్పులు అరిగేవాళ్ళ తిరిగేవారు



నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్‌మండలంలో 37 గ్రామపంచాయతీలు, ఐదు సరిహద్దు గ్రామాలు 20 గిడిన్నతాండా లున్నాయి. అన్ని గ్రామాలకు కార్య దర్శులు ఉండటంతో ఇక్కడ ఎలాంటి సమస్య బయ టికి రావడం లేదు. ఆన్‌లైన్‌లో మహిమ టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇంటింటికి నల్లనీరు అందించారని మహిళలు తెలిపారు. గృహనీలకు వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు అందించారు.పెన్షన్ రెట్టింపు చేశారు సర్పంచుల.ఎంపీటీసీల కాలం పూర్తి వటంతో, అంతా ఆన్‌లైన్ కావడంతో గ్రామ కార్యదర్శులకు అదనపు బాధ్యతలు గ్రామ కార్యదర్శులకు ఇచ్చారు. గ్రామాలలో ఎక్కడికక్కడే పర్యవేక్షణలు చేస్తున్నారు. ప్రతిఇంటికి 24 గంటల విద్యుత్ సరపరా అవుతుందని పలువురు తెలిపారు. పెన్షన్లు పోస్ట్ ఆఫీస్ బ్యాంకులకు వస్తున్నాయి, ప్రజలు ఎవరు ఆఫీసులకు రావడం లేదని అందుకే నాడు కిటకిటలాడే ప్రభుత్వ అభివృద్ధి కార్యాలయం నేడు జనం లేక వెలవెలబోతుందన్నారు.

నాడు కలకలలాడే మండల అభివృద్ధి కార్యాలయం నేడు జనం లేక వెలవెలబోయింది సిబ్బంది వస్తున్నారు.పనుల ముగించుకొని వెళుతున్నారు.ఆన్‌లైన్‌లో మహిమ టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇంటింటికి నల్ల నీరు అందించారని మహిళలు తెలిపారు.

మాలల సింహగర్జనకు తరలిన నాయకులు





మిడ్జిల్ : మాల ఐక్యత కోసం ఎమ్మెల్యే వివేక్ పిలుపుమేరకు మండలంలోని వివిధ గ్రామాలలోని మాలలు హైదరాబాదులో నిర్వహిస్తున్న మాలల సింహగర్జనకు భారీగా మాలలు తరలి వెళ్లారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో మాలసంఘం నాయకులు జంగయ్య, బంగారు, మధు, కృష్ణయ్య, శ్రీకాంత్, వివిధ గ్రామాల చెందిన మాల సంగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవాబ్‌పేట :మండల కేంద్రంలో మాల మహానాడు సంఘం నాయ కులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల మాల మహానాడు సంఘం నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా కాల్వ రామ్‌రెడ్డి పుట్టినరోజు సంబురం

నవతెలంగాణ జడ్చర్ల



ఘనంగా కాల్వ రామ్ రెడ్డి పుట్టినరోజు,పెళ్లిరోజు వేడుకలను షై వాక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్చర్లలో మినీ స్టేడియంలో నిర్వహించారు.క్రీడాకారులు, మిత్రులు, శ్రేయో భిలాషుల మధ్య షై వాక్ అసోసియేషన్ అధ్యక్షులు కాల్వ రామిరెడ్డి జన్మదిన వేడుకలు, కాల్వ రాధిక రామిరెడ్డి దంపతుల పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనం తరం బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలోని బొటానికల్ గార్డెన్ లో ఒక మొక్క నాటారు. అనంతరం జడ్చర్ల లోని మినీ గురుకుల పాఠశాల సదర్శించారు.

ఏఎస్సైకి ఘన సన్మానం



నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న బీచుపల్లి శనివారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆదివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ వెంకటేశ్వర్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. పోలీసు వృత్తి అనేది చాలా ధైర్య సాహసాలతో కూడుకున్నదన్నారు. బీచుపల్లి విధి నిర్వహణలో ఎన్నో ఆటు, పోట్లు తట్టుకుని సమర్థ వంతంగా విధులు నిర్వహించారని కొనియాడారు. అనంతరం పోలీసు సిబ్బందితో కలిసి బీచుపల్లి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐ శివకుమార్ , ఎస్సై సురేందర్, పోలీసు సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు జోరుగా జరుగుతున్నాయని పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్ తెలిపారు. ఆదివారం పెబ్బేరు మండలంలోని పాతపల్లి, రంగాపూర్ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి పార్టీ సభ్యత్వం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రచారం చేస్తూ సభ్యత్వ కార్యక్రమాలను కొనసాగించాలని కార్యకర్తలకు సూచించారు. మహిళలు ఉత్సాహంగా టీడీపీ సభ్యత్వాలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

చలో కలెక్టర్ పాదయాత్రను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ- పాన్‌గల్

చలో కలెక్టర్ కార్యాలయం పాదయాత్రను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్ పిలుపునిచ్చారు. పానగల్ మండలం రేమొద్దుల పాఠశాలలో తరగతి గదుల సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టనున్న పాదయాత్రపై ఆదివారం ఆయన రేమద్దులలో మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ రేమద్దుల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రేమద్దుల గ్రామంలో 6 నుండి 10వ తరగతి విద్యార్థుల సంబంధించిన పాఠశాలలో 160 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. తెలుగు, ఇంగ్లీష్ మీడియం లకు సంబంధించి విద్యార్థులను ఒకటే క్లాస్ రూమ్లో విద్యాబోధన చేస్తున్నారని తెలిపారు. కానీ విద్యార్థులకు పాఠాలు అర్థం కావడం లేదని, చాలా ఇబ్బందిగా ఉందని, బిల్డింగును ఏర్పాటు చేయాలని అప్పటి ఎమ్మెల్యేను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలిసినట్లు తెలిపారు. మన ఊరి మన బడి ప్రణాళికలో బిల్డింగు నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని తెలిపారు. ఆ బిల్డింగు నిర్మాణంలో క్వాలిటీ తక్కువగా, నాసిరికంగా ఉందని భవిష్యత్తుకు ఉపయోగపడాలని పనులను నిలిపివేసి నాణ్యతతో నిర్మించాలని డిమాండ్ చేశామన్నారు. ఈ విషయమై అప్పటి ఎమ్మెల్యేకు, గత సంవత్సరం డిసెంబర్ లో కలెక్టర్ కు, వివిధ దశల్లో ఎస్ఎఫ్ఐ గా వినతి పత్రాలు అందజేశామన్నారు. సంవత్సరం గడుస్తున్నా పాఠశాల నూతన బిల్డింగును, కాంపౌండ్ వాల్ ను నిర్మించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ముట్టడి కోసం పాదయాత్ర కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ పాదయాత్రకు విద్యార్థులు యువకులు, మేధావులు రాజకీయ నేతలు ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, అజయ్, శివ, దినేష్ పాల్గొన్నారు.

సమాజం పట్ల అవగాహనఉండాలి

- డీఈఓ అబ్దుల్ ఘని



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ అబ్దుల్ ఘని

నవతెలంగాణ- వనపర్తి

సమాజంలో జరుగుతున్న పరిణామాల పట్ల ప్రభుత్వ పథకాలపై విద్యార్థులు ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని సూచించారు. ఆదివారం వనపర్తి ఎంఈఓ మద్దిలేటి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్సీ భవనంలో ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు అంశంపై నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఇటీవల అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంవత్సర కాలంలో చేపట్టిన, చేపడుతున్న కార్యక్రమాలపై "ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలు" అనే అంశంపై మండల స్థాయిలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ వ్యాసరచన కార్యక్రమంలో మీడియం వారిగా ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఇంగ్లీష్ మీడియం విభాగంలో వనపర్తి లోని ప్రతిభ హై స్కూల్ కు చెందిన విద్యార్థి కే ప్రేమ్ సాయి కి ప్రథమ బహుమతి, వనపర్తి జిల్లా కేంద్రంలోని లిటిల్ బర్డ్స్ హై స్కూల్ కు చెందిన నాజ్రిన్ కు ద్వితీయ బహుమతి, చాణక్య హైస్కూల్‌కు చెందిన ఎస్ అక్షరకు తృతీయ బహుమతులను అందజేశారు. అలాగే తెలుగు మీడియం విభాగంలో వనపర్తి హరిజనవాడ జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన అబ్దుల్ ఆదిల్ కు ప్రథమ బహుమతి, వనపర్తి జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ పాఠశాలకు చెందిన కే గీతా దుర్గా కు ద్వితీయ బహుమతి, వనపర్తి తెలుగు వార్డెన్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన కె లికితశ్రీ కి తృతీయ బహుమతులు అందజేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు వివిధ పోటీ రంగాల్లోని పరీక్షల్లో పాల్గొనడం ద్వారా తమ మేధో శక్తిని పెంచుకోవచ్చని, సమాజం పట్ల అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి డిసిఇబి సెక్రటరీ ఎస్ చంద్రశేఖర్, ఏ సి జి ఈ కె గణేష్ కుమార్, ఏ ఎం ఓ మహానంది, జీసిడిఓ శుభ లక్ష్మి, గోపాల్పేట్ ఎంఈఓ కె శ్రీనివాస్ గౌడ్, జిహెచ్ఎం ఎం శంకరయ్య, ఆర్. వరలక్ష్మి, డి ఎస్ ఓ శ్రీనివాసులు, వనపర్తి మండల సిఆర్పిలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సృజనాత్మక వెలికి తీసేందుకే పోటీ పరీక్షలు

- ఎంఈఓ నరసింహ



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ

నవతెలంగాణ -వీపనగండ్ల

విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు పోటీ పరీక్షలు దోహదం చేస్తాయని ఎంఈఓ నరసింహ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీబాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆదివారం తెలంగాణ ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. మండలంలోని 8 ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మొదటి బహుమతి వీపనగండ్ల ఉన్నత పాఠశాల విద్యార్థి జయవర్ధన్ , రెండో బహుమతి తూము కుంట ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రీవల్లి , మూడో బహుమతి కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థిని ఆర్షియా అందుకున్నారు. వీరికి ఎంఈవో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీరు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు శ్రీని వాసులు ఆనంద్‌రెడ్డి, శ్రీనివాసులు చంద్రారెడ్డి రాధ సిఆర్పి వెంకటేష్ తదిత రులు పాల్గొన్నారు.








రోడ్లపై పారుతున్న మురుగునీరు

అభివృద్ధిలో మియా పూర్

స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏండ్లు గడుస్తున్నా.. కనీస వసతులకు నోచుకోవడం లేదని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఎన్నికలప్పుడు గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామంటూ ఓట్ల కోసం క్యూ కట్టే నాయకులు ఎన్నికల అనంతరం ఇటువైపే కన్నెత్తి చూడడం లేదని.. 25 సంవత్సరాలుగా తమ సమస్యలను పరిష్కరించాలని పాలకులు.. అధికారులకు ఎన్నిసార్లు విన్న వించినా ఫలితం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



- సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వసతి లేక గ్రామస్తుల ఇక్కట్లు
- రోడ్లపై పారుతున్న మురుగునీరు
- దోమల బెడదతో ప్రభలుతున్న వ్యాధులు
- పాలకులు మారుతున్నా తీరని సమస్యలు
- అర్హులకు అందని సంక్షేమ పథకాలు
- ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేదని గ్రామస్తుల ఆవేదన



వర్షం నీరు రాకుండా కవర్ కప్పిన గుడిసె.



నిరుపయోగంగా ఉన్న మినీ వాటర్ ట్యాక్

నవతెలంగాణ- వీపనగండ్ల

చిన్నంబావి మండల పరిధిలోని మియాపూర్ గ్రామంలో 10వార్డులు ఉండగా సుమారు 600 కుటుంబాలు 1,600 ఓటర్లు ఉన్నారు. గ్రామంలో పాలకులు మారుతున్నా అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదని, గ్రామంలో ఏవార్డు కెళ్లినా సమస్యలే స్వాగతం పలుకు తాయంటున్నారు. ప్రధానంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగు నీటి వసతి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటు న్నారు. గ్రామపంచాయతీ భవనం కూడా శిథిలావస్థకు చేరిందని, నూతన భవనానికి నిధులు మంజూరైన ఎవరూ పట్టించుకోక పోవడంతో నిధులు నిరుపయోగంగా ఉన్నాయంటున్నారు. డ్రైనేజీలు లేక రోడ్లమీద మురుగు నీరు ప్రవహించడంతో పాటు గ్రామంలో పై భాగంలో జూరాల కాలువ ఉండడంతో నీరు అంతా లోతట్టులో ఉన్న గ్రామంలోకి నిరంతరం ఉసిలి రోడ్ల పైన ఇళ్ల మధ్య పారుతుండడంతో దోమలు, ఈగలకు ఆవాసంగా మారి విషజ్వరాల బారిన పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ప్రధానంగా రచ్చకట్ట నుండి, బీసీ కాలనీతో పాటు అనేక వార్డుల్లో డ్రైనేజీలు లేక పోవడంతో నిత్యం మురుగు నీరు రోడ్లమీద ప్రవహిస్తోందంటున్నారు. గతంలో వేసిన సీసీ రోడ్లు ధ్వంసమై నీరు నిలిచి మడుగుల్లా మారాయంటున్నారు. కొన్ని వార్డుల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ఆయా వార్డు వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని కేశవులు ఇంటి వద్ద ఉన్న మినీ వాటర్ ట్యాంక్, వెలగొండకు వెళ్లే రోడ్డు పక్కలో ఉన్న మినీ ట్యాంకులు నిరుపయోగంగా ఉన్నాయంటున్నారు. మినీ ట్యాంకులు ఎగువ ప్రాంతంలో ఉండం, బోరు మోటారు ద్వారా వచ్చే పైప్‌లైన్‌కు కొందరు డైరెక్టు కనెక్షన్లు తీసుకోవడం వల్ల మినీ ట్యాంకుకు నీళ్లు ఎక్కడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా అవుతున్నా కొన్ని కాలనీలకు మాత్రం అరకొరగా వస్తున్నాయంటున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టినా అధికారుల అలసత్వం, ప్రజా ప్రతినిధుల పట్టింపు లేని ధోరణితో గ్రామాలలో స్వచ్ఛత కరువైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

అర్హత ఉన్నా..

గ్రామంలో దాదాపు 100 కుటుంబాలు పూరి గుడిసె, రేకుల షెడ్డు, పాత మట్టి మిద్దె ఇండ్లలో జీవిస్తున్నారు. వీరిలో అనేక మంది అర్హత ఉన్నా పక్కా ఇండ్లకు నోచుకోవడం లేదన్నారు. దాదాపు 50 మంది వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని వారికి అర్హత ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదంటున్నారు. రేషన్ కార్డు లేని కుటుంబాలు 100 వరకు ఉన్నాయంటున్నారు.

అధికారులను నిర్బంధించినా..

25 ఏళ్ల నుంచి సమస్యలతో సతమతమౌతున్నా ప్రజాప్రతినిధులు గ్రామ అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి జిల్లాగా ఉన్న సమయంలో గ్రామానికి వచ్చిన అధికారులను కూడా గ్రామపంచాయతీ భవనంలో నిర్బంధిస్తే అప్పట్టికి హామీలిచ్చిన ఉన్నతాధికారులు అనంతరం పట్టించుకో లేదన్నారు.

సమస్య పరిష్కారం కోసం అనేకసార్లు సీపీఎం, ఇతర ప్రజా సంఘాల ఆధ్వ ర్యంలో అనేకసార్లు మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా, వనపర్తి జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇచ్చినా సమస్య పరిష్కారం కావడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కొల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా అధికారులు గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్క రించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మంత్రి చొరవ చూపాలి



మియాపూర్ గ్రామంలో నెలకొ న్న సమస్యల పరిష్కారం కోసం గతంలో అనేక పోరాటాలు నిర్వ హించి అధికారులకు. ప్రజాప్రతిని ధులకు వినతి పత్రాలు అందజేసి నా ఫలితం లేదు. కొనేళ్లుగా గ్రామ స్తులు సమస్యలతో సతమతమౌ తున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవ తీసుకొని గ్రామాభివృద్ధికి కృషి చేయాలి.

- రాజేందర్ గౌడ్, సీపీఎం మండల కమిటీ సభ్యులు

నాలుగేండ్లు అవుతున్నా పింఛన్ రాలే



కరోనా సమయం కంటే ముందు నా భర్త చనిపోయాడు. నాలుగేండ్లుగా వితంతు పింఛన్ కోసం అధికారులకు దరఖాస్తు చేయడంతో పాటు గ్రామ నాయకులకు విన్నవిస్తున్నా ఫలితం లేదు.

- లక్ష్మీ దేవమ్మ, గ్రామస్తురాలు

గుడిసెలో ఉంటున్నాం



గ్రామంలో ఇల్లు లేక భర్త పిల్లలతో పూరి గుడిసెలో ఉంటున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామటుంది. నాకు ఇల్లు మంజూరు చేయాలి.

- బోరెల్లి వసంత, గ్రామస్తురాలు

80 శాతం ఉన్నా..



ప్రమాదంలో కాలు విరగడంతో కుడికాలు పూర్తిగా తీసేశారు. సదరం సర్టిఫికెట్‌లో 80 శాతం ఉన్నా నాకు పిం ఛన్ మంజూరు చేయడం లేదు. కాలు లేక పోవడంతో కూలి పని చేయలేక ఇంటి కాడ ఉంటున్నా. కుటుంబ పోషణ బారంగా మారింది. అధికారులకు అనేకసార్లు విన్న వించినా ఫలితం లేదు.

- దేవని కురుమయ్య, గ్రామస్తుడు

రైతుపండుగ సభ కాదు .. రైతులకు బెదిరింపు సభ

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ -వనపర్తి

రైతు పండుగ పేరుతో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సభ రైతుసభ కాదని... రాష్ట్ర రైతాంగానికి బెదిరింపు సభల కొనసాగిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. రైతు పండుగ కార్యక్రమం నేపథ్యంలో శనివారం ఏర్పాటు చేసిన బహిరంగ సభ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగంపై ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైతు పండుగ పేరుతో కొడంగల్‌లో భూములు ఇవ్వకుండా గిరిజన రైతులు ఎదురు తిరిగినందుకు రాష్ట్రంలోని రైతులను బెదిరించేందుకు ఈ సభ పెట్టినట్లుందని ఆయన పేర్కొన్నారు. మీరు ఇవ్వకున్నా నేను గుంజుకో వడం ఖాయం అని రేవంత్ బహిరంగంగా బెదిరించినట్లుందని ఆయన విమర్శించారు. పాలమూరు మీద ప్రేమ ఉంటే ఏడాది కాలాన్ని ఎందుకు హారతి కర్పూరంలా కరిగించావని ప్రశ్నించారు. ఏడాదిగా రేవంత్ కు పాలమూరు మీద ధ్యాసనే లేదని, రేవంత్ జరుపుతున్న సంబరాలు చూసి ప్రజలు సంభ్రమాశ్చర్యాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. నిజంగానే నీకు చిత్తశుద్ధి ఉంటే నిమిష, నిమిషం కృష్ణానీళ్లను ఒడిసిపట్టి ఉండేవాడివని సీఎంను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అది లేకనే ఈ ఏడాది కృష్ణా నీళ్లను అవకాశం ఉన్నా వాడుకోలేక సముద్రం పాలు చేశావని పేర్కొన్నారు. పాలమూరు తపన, పాలమూరు ధ్యాస, పాలమూరు వేదన ఎక్కడా సీఎంలో ప్రజలకు కనిపించలేదని తెలిపారు. రేవంత్ సీఎం అయ్యాక ఏడాది పాలనలో పాలమూరు జిల్లాలో తట్టెడు మట్టి ఎత్తింది లేదని ఘాటుగా విమర్శించారు. పాలమూరు వలసలకు కారణమే కాంగ్రెస్ పాలన అని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు పచ్చబడిందని తెలిపారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో పాలమూరు మళ్లీ వెనకబడిందని పేర్కొన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులను పడావుపెట్టి ఏడాది కావస్తుందన్నారు. వట్టెం పంప్ హౌస్ మునిగితే ఇప్పటివరకు ఒక్క మంత్రి ఇటువైపు కన్నెత్తి చూడలేదన్నారు. నేను పాలమూరు బిడ్డను, నాకు బాధ్యత ఉంది అంటూ రేవంత్ హూంకరించడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. రైతు పండగ పేరుతో వందల కోట్లు దుర్వినియోగం చేశారన్నారు. ఆర్టీసీ బస్సులను మళ్లించి ప్రజలకు రవాణా సౌకర్యం లేకుండా చేశారన్నారు. ఇప్పటికైనా రేవంత్‌కు చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పెండింగ్ 10 శాతం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని సూచించారు. పాలమూరు సభలో రేవంత్ ప్రసంగం ఆత్మస్తుతి, పరనిందలా సాగిందని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

సౌండ్ సెట్ వితరణ



ఆలయానికి సౌండ్ సిస్టం అందజేస్తున్న దిలీప్ కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలోని మిట్ట ఆంజనేయస్వామి ఆలయానికి పెబ్బేరుకు చెందిన స్వామి భక్తులు వల్లభ్ రెడ్డి దిలీప్ కుమార్‌రెడ్డి యాబై వేల విలువ చేస్తే సౌండ్ సిస్టమ్ సెట్టును వితరణగా ఆదివారం అమావాస్య రోజు అందజేశారు. గత కొంత కాలంగా ఆలయంలో సౌండ్ సిస్టం లేక భక్తులకు భక్తి గీతాలకు ఇబ్బందులు ఉండేవని ఆలయ అర్చకులు నవీన్ కుమార్ చార్యులు తెలిపారు. భక్తుల కోర్కెల మెరకు వల్లప్ రెడ్డి దిలీప్ కుమార్‌రెడ్డి దంపతులు స్పందించి ఆలయానికి సౌండ్ సిస్టమ్‌వితరణ చేశారు. ఆలయ కమిటీ తరఫున వారికి కృ తజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గౌని బుచ్చారెడ్డి, లక్ష్మీకాంతారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, బసాల వెంకటేశ్వర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మేకల ఎల్లయ్య, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన మాలలు

నవతెలంగాణ -వీపనగండ్ల

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులో నిర్వహించే మాల సింహగర్జనకు మండల కేంద్రంతో పాటు, పుల్గర్ చర్ల, సంపత్‌రావుపల్లి, సంగినేని పల్లి పలు గ్రామాల నుంచి మాలలు ప్రత్యేక వాహనాలలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కన్వీనర్ రామేశ్వరరావు, కో కన్వీనర్ విజయ్ కుమార్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు అండగా నిలవాలి

- ఎన్పీఆర్డీ రాష్ట్ర నాయకుడు చెన్నయ్య

నవతెలంగాణ -మదనాపురం



రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సమస్యలను పరి ష్కరించి అండగా నిలవాలని ఎన్పీఆర్డీ రాష్ట్ర నాయ కులు కోటకొండ చెన్నయ్య తెలిపారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం సాయంత్రం జిల్లా కమిటీ సభ్యులతో వన పర్తి జిల్లా ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అం దించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు వికలాంగులకు ఇచ్చిన హామీలను నీరు గార్చడం సరి కాదన్నారు.సిఎం రేవంత్ రెడ్డితో సహా మరీ కొందరు కాంగ్రెస్ నేతలు పెన్షన్ పెంచి ఆదుకుంటామని తెలిపిన విషయం మరవడం బాదకారణమన్నారు.ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినప్పటికీ చిన్నచూపు చూడటం సరికాదని వెల్లడించారు.వెంటనే పెన్షన్ పెంచి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు కోరారు.కార్యక్రమంలో ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్షులు ప్రభుస్వామి,కార్యదర్శి నరసింహ,శ్యామ్,సురేందర్ రెడ్డి,తిరుపతి గౌడ్,బంగారయ్య,నాగమ్మ,లక్ష్మి,చిన్న గట్టన్న,చీర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా బాలికల కబడ్డీ జట్టు ఎంపిక

నవతెలంగాణ -ఆత్మకూర్

వనపర్తి జిల్లా సీనియర్ బాలికల జట్టును ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం ఎంపిక చేసినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ రాము ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం 55 మంది క్రీడాకారులు పాల్గొనగా ప్రతిభ కనబరిచిన 12 మంది బాలికలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ఎంపికైన వారిలో లక్ష్మి. అనూష, చిట్టెమ్మ, శాంతమ్మ, శ్రీవాణి, తులసి, పద్మ, వెన్నెల, శిరీష, నిర్మల, హారిక, ప్రవళిక, మానస, లక్ష్మి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం కురుమయ్య , డివైఎస్ఓ సుధీర్ కుమార్ రెడ్డి, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ జి.సురేందర్ రెడ్డి, కబడ్డీ సీనియర్ క్రీడాకారుడు జేపీసీ వేణుగోపాల్, వెంకట్ రాములు, బాబుజి.పిడి, పీఈటీలు నిరంజన్ గౌడు, మధు, అంజి, ఝాన్సీ, శివాని, త్రివేణి, మహేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
3
సోమవారం | డిసెంబర్ 02, 2024 | www.navatelangana.com

ప్రజా పలానా - ప్రజా వజ్రోత్సవాలులో 2కె రన్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ప్రజా పలానా - ప్రజా వజ్రోత్సవాలు, షెడ్యూల్ ప్రకారం 2కె రన్ జడ్పీహెచ్ఎస్ బాయ్స్ గ్రౌండ్ నుంచి ట్యాంక్ బండ్, నాగర్‌కర్నూల్ వరకు యువత, క్రీడా విద్యార్థులను కలుపుకొని నిర్వహించారు. సీతారాం, డీపీఓ రామ్ మోహన్, పశుసంవర్ధక అధికారి జీవీ.రమేష్, డీఆర్డీఏ సిబ్బంది, ఫుట్‌బాల్ అసోసియేషన్, వాలీబాల్ అసోసియేషన్, కబడ్డీ అసోసియేషన్, వాకింగ్ క్లబ్ నాగర్‌కర్నూల్, సుభాషిణి, నరేష్ తదితరులు ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని చెరుకూరు గ్రామానికి చెందిన పురుగుల సాయికుమార్ పేరిట మంజూరైన రూ.60 వేల సీఎం సహాయనిధి చెక్కును కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో ప్రవేటు ఆస్పత్రులలో చికిత్స చేసుకున్న ఆస్పత్రి బిల్లుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయని పేరిట బడుగులకు బాసటగా నిలిస్తుందన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

రిజర్వేషన్లు సాధించి తీరుతాం..

- మాదిగ జేపీసీ జిల్లా అధ్యక్షుడు పూలే రాజు

నవతెలంగాణ-వెల్దండ

ఎన్నో పోరాటాల ఫలితంగా మాదిగలకు దక్కాల్సిన రిజర్వేషన్లు కార్య రూపం దాల్చాయని రిజర్వేషన్లు సాధించి తీరుతామని మాదిగ జేపీసీ జిల్లా అధ్యక్షుడు పులే రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ని శక్తులు ఏకమైనా వర్గీకరణ ఆపడం సాధ్యం కాదన్నారు. ఉద్యోగాలలో మాదిగలకు 12శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సి ఉందన్నారు. మందకృష్ణ, డాక్టర్ పిడమర్తి రవిలతో పాటుతో ఎంతోమంది కృషితో ఉద్యమాల ఫలితంతో సుప్రీంకోర్టు తీర్పు మాదిగలకు సరైనదే అని ఇచ్చిందని, రిజర్వేషన్లు సాధించి తీరుతామన్నారు.

పోలీస్ కిష్టయ్యకు ఘన నివాళి



నవతెలంగాణ-వెల్దండ

తెలంగాణ ఉద్యమ అమరుడు పోలీస్ కిష్టయ్య వెల్దండ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహత పోలీస్ కిష్టయ్య చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీస్ కిష్టన్న ఆశయాల సాధనకు ముదిరాజ్ సంఘం ఎల్లవేళలా ముందుంటుందన్నారు. కిష్టన్న స్ఫూర్తితో కుల హక్కులను పోరాల ద్వారా పొందుతామన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మల్లేష్, నాయకులు లింగం, శ్రీను, కృష్ణ, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

కమాన్‌లో ఇరుకపోయినా లోడు లారీ

- వాహనదారులకు ఇబ్బంది



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని బస్టాండ్‌లో దేవుని తిరుమలాపూర్ వెళ్లే దారిలో కమాన్‌లో లోడుకు మించి లోడు సంచులను లారీ తీసుకెళ్తున్న దారి కమాన్‌లో ఆదివారం ఇరుక్కుపోయింది. ఆదివారం కావడంతో మైసమ్మ దేవత జాతరకు వెళ్లే భక్తుల రద్దీ కూడా ఉండడంతో వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలిగాయి. ట్రాఫిక్ జామ్ కావడంతో వీరు ఇబ్బందులు పడ్డారు. అధికంగా ధాన్యం సంచులను లోడు చేసుకోవడం వలన ఈ సంఘటన జరిగిందని వాహనదారులు, ప్రజలు అంటు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అధిక లోడులో ఉన్న లారీలను గమనించాలని, అధికలోడుతో ఉన్న లారీలను నియంత్రించి వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుతున్నారు.

అయ్యప్ప స్వాములకు అన్నదానం



నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంలోని అయ్యప్ప స్వాములకు ఆదివారం వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు హనుమాన్ చాలీసా పారాయణం, రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, మాజీ ఎంపీటీసీ ఉమా విజయేందర్, నాయకులు శశిపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, సింహారెడ్డి, కసారపు వెంకటయ్య, బయ్య మల్లయ్య, కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ దేవత జాతరకు తగ్గిన రద్దీ



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నాయనోనిపల్లి శివారులో వెలసిన మైసమ్మ దేవత జాతరకు ఈ ఆదివారం భక్తుల రద్దీ తగ్గింది. ప్రతి ఆదివారం జరిగే మైసమ్మ జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుంచి మైసమ్మ దేవతను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. మైసమ్మ దేవత హుండీ ఆదాయం రూ.70వేలు వచ్చిందని మైసమ్మ దేవత ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గొడుగు శ్రీనివాసులు, ఇన్చార్జి ఈవో రామశర్మలు తెలిపారు.

అగ్ని ప్రమాదానికి గురైన పశువుల మేత



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల కేంద్రంలోని మేకల రామకృష్ణ అనే రైతు పశువులకై మేతకై సమకూర్చుకున్నటువంటి గడ్డి మరియు మినుప బుడ్డల పొట్టు ప్రమాదవశాత్తు ఆదివారం అగ్ని ప్రమాదానికి గురైంది. సుమారుగా 30 నుంచి 40 వేల రూపాయల నష్టం కలిగిందని రైతు రామకృష్ణ తెలియజేశారు.

విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎంఈఓ

నవతెలంగాణ - తెలకపల్లి



రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారంలోకి వచ్చాక సంవత్సర కాలంగా విద్యారంగ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నదని మండల విద్యాధికారి సి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాలు తొమ్మిది రోజుల సంబరాలలో భాగంగా ఆదివారం మొదటి రోజు 'ఎడ్యుకేషన్ డే' మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు చెందిన విద్యార్థులకు 'పునరుత్పాదక శక్తి వనరులు' అనే అంశంపై 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పాఠశాలలకు మౌలిక వసతులు, ఉచిత విద్యుత్తు, ఉపాధ్యాయుల ప్రమోషన్లు, నూతన ఉపాధ్యాయుల నియామకము, జాబ్ క్యాలెండర్, స్కిల్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు, మాదకద్రవ్యాల కట్టడి, కొలువుల పండుగ, విద్యార్థుల డైట్ కాస్మొటిక్ ఛార్జీలు పెంపు, మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు ప్రతినెలా చెల్లింపు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు ఎల్ల గౌడ్, వెంకటేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతన రూ.26వేలు అమలు చేయాలని లేబర్ కోడ్‌లు రద్దు చేసేవరకు పోరాటం కొనసాగించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి అన్నారు.

ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సీఐటీయూ జనరల్ బాడీ సమావేశంలో కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికవర్గాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తుందన్నారు. దీన్ని తిప్పుకొట్టడానికి కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలన్నారు .1988 చికాగో అమరవీరుల పోరాట రక్తంతో 8గంటల పని దినాన్ని సాధించుకుంటే ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12గంటల పని దినాన్ని అమలు చేయడం కోసం పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తూ కార్మికుల మాత్రం కనీస వేతనాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. దేశానికి సంపద సృష్టికర్తలు పెట్టుబడుదారులని చెప్పడం పెట్టుబడిదారుల పట్ల మోడీకున్న ప్రేమ ఎంతో అర్థం చేసుకోవచ్చు న్నారు. కానీ ఈ దేశానికి సంపద సృష్టికర్తలు కార్మికవర్గమ ని, ఆ కార్మిక వర్గంతో దేశ అభివృద్ధి చెందుతుందన్నారు. అలాంటి కార్మికవర్గాన్ని తక్కువ చేసి మాట్లాడటం సరైన చర్య కాదన్నారు. దేశంలో రోజువారి కనీస వేతనం 175 రూపాయలుగా నిర్ణయించడం కార్మిక వర్గం శక్తిని దోచుకోవ డమేనన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకంలో పనిచేస్తున్న ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు మధ్యాహ్న భోజనం తదితర రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లు వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు వర్దం పర్వతాలు, ఈశ్వర్ సహాయ కార్యదర్శులు పొదిల రామయ్య, మల్లే ష్, వసియోద్దీన్, దశరథం, కోశాధికారి కొంపల్లి అశోక్, గ్రామ పంచాయతీ నాయకులు శంకర్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి, ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, శివలీల పాల్గొన్నారు.

మాలలు ఏకతాటిపై రావాలి

- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చెవ్వ మాధవులు





నవతెలంగాణ - తిమ్మాజిపేట

తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిటీ పరంగా రెండవ స్థానంలో ఉన్న మాలలు రాజకీయ పార్టీలకు కనువిప్పు కలిగేవిధంగా ఏకతాటిపై రావాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చెవ్వ మాధవులు అన్నారు. వర్గీకరణ వద్దు ఎస్సీల ఐక్యతే ముద్దు అనే నినాదంతో ఆదివారం హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్‌లో మాలల సింహ గర్జన బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ బహిరంగ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి చేరుకొని అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలు వేశారు. వివిధ పార్టీలలో ఉన్న మాలలు ఏకతాటిపై వచ్చి ఐక్యత చాటాలన్నారు. అనంతరం హైదరాబాద్‌లో జరిగే బహిరంగ సభకు తరలివెళ్లారు. తరలి వెళ్ళిన వారిలో గౌరవ అధ్యక్షులు మరికల్ చెన్నయ్య, మాల నాయకులు బంగారు, మహేష్, రవి, వెంకటన్న, తిరుపతయ్య, కురుమయ్య, మన్యం వున్నారు.

పెంట్లవెల్లి : మండలం కేంద్రంలో డా.బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం పీవీ.రావు మాలమహానాడు జాతీయ కమిటీ నాయకులు మూలే మేఘరాజు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఛలో హైదరాబాద్‌కు మండలంలోని పలు గ్రామాల మాలలు బయలుదేరారు. కార్యక్రమంలో గోవు రాజు, బిజ్జ వెంకటేష్, గట్టు వెంకస్వామి, గోవు తిరుపతయ్య, మూలే చంద్రశేఖర్, ఏటూరి వెంకటయ్య, కోట్ల కొండల్, బోడ చిన్నకేశవు, ఏటూరి నాగశేషి, మూలే శ్రీనివాస్, కుమార్, గోవు శరత్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని చంద్రకల్ గ్రామం నుంచి హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల సింహగర్జనకు గ్రామ మాల మహానాడు అధ్యక్షుడు బండి సాయిబాబా, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తగిలి వెంకటస్వామి, మాజీ సర్పంచ్ చెక్కుల నరసింహ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ మాల మహానాడు నాయకులందరూ బయలుదేరారు. అదేవిధంగా మండలంలోని వెన్నచర్ల, నక్కలపల్లి, ముష్టిపల్లి, మరికల్, సాతాపూర్, గంట్రావుపల్లి, యాపట్ల, కల్వకోల్ తదితర గ్రామాల నుంచి మాలలు సింహగర్జనకు బయలుదేరారు.

వెల్దండ : మండల పరిధిలోని కొట్ర గ్రామం నుంచి మాలల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదులో తలపెట్టిన మాల మహానాడు సభకు ఆదివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తమ వాహనంలో తరలివెళ్లారు. కార్యక్రమంలో రాములు, పోషయ్య, మల్లయ్య, చెన్నయ్య, అల్లాజి, ఆంజనేయులు, వెంకటయ్య, శీను ,అశోక్, గణేష్ , లక్ష్మణ్ , ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



నాసిరకం పనులతో తెగిన చోటే మళ్లీ మళ్లీ తెగుతున్న కేఎల్ఐ కాలువలు



నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రం పరిధిలోని లక్ష్మాపురం కట్ట సమీపంలోని అక్విడెంట్ వద్ద కేఎల్ఐ కాల్వ మూడోసారి తెగింది. ఈ సంవత్సరం కాల్వ ప్రారంభంలో అక్విడేట్ వద్ద పెద్ద ఎత్తున కాలువ నిర్మాణం తెగిపోవడంతో కృష్ణ జలాలు పెద్ద ఎత్తున పంట పొలాల మీదుగా వెళ్లడంతో వృధా అవ్వడంతో పాటు పంటలు నాశనమయ్యాయి. కేఎల్ఐ అధికారుల నాసిరకం పనులు, నిర్లక్ష్యం కారణంగా కేఎల్ఐ కాల్వ మరోసారి తెగిపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కలువ నిర్మాణ పనులు నాణ్యతతో చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. ప్రధానిగా అక్విడెండ్ల వద్ద కాల్వ నిర్మాణపరులు నాణ్యవంతంగా చేయాలని లేని పక్షంలో మరోసారి గండిపడే అవకాశం ఉందని రైతుల పేర్కొంటున్నారు.

జనవాసాల్లోకి 'సాంబార్ కణితి'

- వీధి కుక్కల బారి నుండి కాపాడిన గ్రామస్తులు



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ రేంజ్ అటవీ ప్రాంతం సోమశిల ఫారెస్ట్ నుంచి గ్రామానికి వచ్చిన 'సాంబార్ కణితి'ని వీధి కుక్కల బారి నుంచి సోమ శిల గ్రామస్తులు కాపాడి అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. ఆ కణితిని స్వాధీనం చేసుకున్న అటవీశాఖ అధికారులు వెటర్నరీ డాక్టర్ పాషా ఖాన్ దగ్గర వైద్యం చేయించి అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. అటవీ శాఖ అధికారులు ముజీబ్ ఘోరి, వెంకటయ, నిరంజన్, నాగమల్లి తదితరులు ఉన్నారు.

ఎన్.బాల మల్లేష్ మృతి సీపీఐకి తీరని లోటు

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.కేశవులు గౌడ్



నవతెలంగాణ - తెలకపల్లి

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉద్యమాల కెరటం ఎన్.బాల మల్లేష్ మృతి చెందడం సీపీఐ పార్టీకి తీరని లోటని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కే.కేశవులు గౌడ్, మండల కార్యదర్శి వి.రవీందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాల మల్లేష్ గుండెపోటుతో శనివారం అకాల మరణం చెందారని వారి మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వామపక్ష భావజాలంతో విద్యార్థి యువజన వివిధ ప్రజా సంఘాల్లో మమేకమై ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజా సమస్యల పైన నిరంతరం పోరాటాలు చేస్తూ ఎర్రజెండానే ప్రజలకు అండ అనే ఆకాంక్షతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను చైతన్య పరచిన గొప్ప ఉద్యమకారుడన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ సీపీఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి స్థాయికి చేరారని పేద ప్రజల సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారన్నారు. పార్టీ కోసమే తమ తుది శ్వాస వరకు పోరాటాలు చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ఎస్.శంకర్ గౌడ్, రైతు సంఘం అధ్యక్షులు డి.బాలమురళి, మండల కార్యదర్శి రవీందర్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.వెంకట్ స్వామి, జి.శంకర్, బ్రమ్మెందర్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు దేశమోని అంజి పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి : సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ మరణం జిల్లా సీపీఐ పార్టీకి తీరని లోటని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు కందాల రామకృష్ణ, కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోళ్ల యేసయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మరణం పట్ల ఐదు నిమిషాలు మౌనం పాటించి విప్లవ జోహార్లు తెలిపారు. కార్యక్రమంలో మండల సీపీఐ కార్యదర్శి బోల్లెద్దుల శ్రీనివాసులు, వివిధ గ్రామాల కార్యదర్శులు లక్ష్మణస్వామి, మదిలేటి, ప్రకాష్, బోయ సాయిలు, శ్రీశైలం గౌడ్, రాధాకృష్ణ, దేవుని తిరుమలాపూర్ మాజీ సర్పంచ్ కేశంపేట రాములు తదితరులు పాల్గొన్నారు.

పశు రోగాలను దరి చేరనివ్వొద్దు..


- జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవి రమేష్

వెల్దండ : రైతులు పశువులలో వచ్చే రోగాలను దరిచేరనివ్వొద్దని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవీ రమేష్ అన్నారు. ఆదివారం కుప్పగండ్ల, తెల్లపలుగు తండాలో జాతీయ సేవా పథకం ద్వారా పశు వైద్య శిబిరం నిర్వహిచారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి.వి రమేష్, డాక్టర్ పి శ్యాంసుందర్, డాక్టర్ శివ, డాక్టర్ ప్రవీణ్, యూనివర్సిటీ ప్రొఫెసర్లు డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ కెసిఎస్ రెడ్డి, డాక్టర్ స్రవంతి, డాక్టర్ పండిట్ రెడ్డిలు పశువులను పరీక్షలు చేసి అవసరాన్ని మందులు అందజేశారు. కార్యక్రమంలో విజయ డైరీ పాల సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, చెన్నయ్య గౌడ్, రవి, సిబ్బంది నరేష్ రెడ్డి, వెంకన్న, నరసింహ, ఫణిందర్ రెడ్డి, తిరుపతయ్య, శ్రీను, బాలు, సాయిబాబా, విజ యేందర్, రైతులు పాల్గొన్నారు.



10 నుంచి మద్దిమడుగు బ్రహ్మోత్సవాలు





నవతెలంగాణ-అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతంలోని పదరా మండలం మద్దిమడుగు గ్రామంలో వెలసిన పబ్బతి అంజనేయ స్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు డిసెంబర్ 10 నుంచి 15 వరకు జరగనున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులకు వసతులు సౌకర్యాలు కల్పించడంలో పాలకవర్గం కృషి చేస్తుంది. తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ప్రత్యేక గుర్తింపు పొందింది మద్దిమడుగు ఆంజనేయ స్వామి దేవాలయం.


వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు..

11న నిత్యార్చన, విగ్నేశ్వర పూజా, అంకురార్పణ ధ్వజ రోహనం. 12న వాస్తు పూజా, హోమం, నీరాజనా మంత్రపుష్పం, చండీ హోమం. 13న మూల మంత్ర హోమాలు, మహా నివేదన నిరాజనం, రాత్రి పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం. 14న రుద్ర హోమం, రోజువారి నిత్య అభిషేకం, రాత్రికి సీతారాముల వారి కల్యాణోత్సవం, గరుడ వాహన సేవ, హనుమాన్ మహా పడిపూజ.15న రోజు వారి అభిషేకం, పూజా, హనుమాన్ గాయత్రీ హోమం, మహా పూర్ణహుతి. ప్రత్యేకంగా ఐదు రోజులపాటు శ్రీ హనుమాన్ దీక్ష మాల విరమణ ఉంటుంది. బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచి ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, హైదరాబాద్, పరిగి, రంగారెడ్డి, ఆంధ్రప్రదేశ్ మాచర్ల, కర్ణాటక శివారు గ్రామాల నుంచి భక్తులు పాల్గొంటారు. హైదరాబాద్, మహబూబ్‌నగర్, దేవరకొండ, నల్గొండ, మిర్యాలగూడ, మాచర్ల, నాగర్‌కర్నూల్, అచ్చంపేట డిపోల నుంచి ఆర్టీసీ అధికారులు బస్సులు సౌకర్యం ఉంటుంది. భక్తులు నిద్ర చేయడానికి 30 గదుల సౌకర్యం ఉంటుంది. భక్తులు ఆలయంలో ఇబ్బందులు పడకుండా ఆలయ ప్రాంగణం కాంపౌండ్ వాల్, ఆలయం ప్రాంగణంలో సీసీ రోడ్డు నిర్మించారు. భక్తుల కోసం ప్రత్యేకంగా రక్షిత మంచినీళ్ల సౌకర్యం కల్పించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి పాల్గొంటారని ఆలయ కమిటీ చైర్మన్ రాములు తెలిపారు.

మద్దిమడుగు ఆలయ చరిత్ర..

పశు సంపదకు నిలయం నల్లమల్ల ఈ ప్రాంతంలో 1969-70 నాటి కాలంలో పశువులు అనారోగ్యం బారినపడి చనిపోతున్నాయి. రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఆ సమయంలో మారడుగు గ్రామానికి చెందిన దేశావత్ మాన్ సింగ్ బాహోజీ మద్దిమడుగు వేప చెట్టు కింద ఆంజనేయ స్వామి వెలిసిన ప్రాంతానికి మారడుగు గ్రామం నుంచి 12 కిలోమీటర్లు ఇంటి వద్ద చేసిన జొన్న రొట్టెలను మూట కట్టుకొని నడుచుకుంటూ వెళ్ళాడు. శుక్రవారం, శనివారం, ఆదివారం మూడు రోజులపాటు అక్కడే ఉండి అంజనేయస్వామికి పూజలు చేశాడు. అప్పుడప్పుడే పరిసర గ్రామాల నుంచి ప్రజలు ఆ ప్రాంగణానికి వచ్చి ఆంజనేయ స్వామి విగ్రహానికి పూజలు చేసేవారు. ఆ సమయంలో ఆంజనేయస్వామి గురించి, ఆయన మహిమల గురించి ప్రజలకు మాన్ సింగ్ బాహోజీ వివరించారు. అలా ప్రజలు ఆంజనేయస్వామికి భక్తులుగా మారారు. వారి కష్టాలు తీరాలని మొక్కుకునేవారు. వారికి మంచి జరిగితే మళ్లీ వచ్చి ప్రజలు ఆంజనేయస్వామికి పూజలు చేసి మొక్కులు తీర్చుకునే వారు. ఆవు, దూడలు విరాళంగా ఇచ్చేవారు. గుడి అభివృద్ధికి దేశావత్ మాన్ సింగ్ బాహోజీ కృషి చేశారు. మద్దిమడుగు ఆలయం నిర్మాణం అభివృద్ధి పైన మారడుగు గ్రామానికి చెందిన దేశావత్ మాన్ సింగ్ బహోజీ కుటుంబం ఎంతో శ్రమించింది. దీంతో దినదినంగా మద్దిమడుగు ఆలయం ఎంతో అభివృద్ధి చెందింది. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఆరోజు మాన్ సింగ్ బాహోజీ మద్దిమడుగు ఆంజనేయస్వామి గురించి ప్రచారం చేశాడు. ఆంజనేయస్వామి కరుణించాడు. అందుకే దేశావత్ మాన్ సింగ్ బహోజీ కుమారుడు దేశావత్ రాములు ఇప్పుడు ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎన్నికయ్యారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఆలయం అభివృద్ధికి కృషి చేస్తా..



స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో మద్దిమడుగు ఆంజనేయస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా. 11వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. మద్దిమడుగు వచ్చే భక్తులకు యాత్రికులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు, వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నాం. భక్తులు నిద్ర చేయడానికి 100 అదనపు గదులు నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

- ఆలయ కమిటీ చైర్మన్ దేశావత్ రాములు.

అంగన్వాడీలను..

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

• సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.వెంకట్రామారెడ్డి



నవతెలంగాణ - నారాయణపేట

అంగన్వాడి యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుష్ప మద్దూర్ ప్రాజెక్టు అధ్యక్షురాలు అధ్యక్షతన వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.వెంకట్రామరెడ్డి హాజరై మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని, పీఎఫ్, ఈ ఎస్ ఐ , గ్రాట్యువిటీ , పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గుజరాత్ అంగన్వాడీ టీచర్ల న్యాయబద్ధమైన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని మనం హక్కులు సాధించుకోవాలని శశికళ అన్నారు. జోషి మాట్లాడుతూ ఐక్య ఉద్యమాల ద్వారా మన సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రభుత్వం తీసుకొస్తున్న లేబర్ కోడ్ లను తిప్పి కొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు శశికళ, ఉపా ధ్యక్షులు బీ.జోషి, యూనియన్ మద్దూరు ప్రాజెక్టు కార్యదర్శి రాధమ్మ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు విదేశాల్లో ..

పై చదువులకు స్కాలర్షిప్

• జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి ఎంఏ రషీద్

నవతెలంగాణ - నారాయణపేట



తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అల్ప సంఖ్యాక వర్గాల (ముస్లిములు, క్రైస్తవులు, బౌద్ధులు, సిక్కులు, జైనులు, పార్శీలు) విదేశాలలో పై చదువుల నిమిత్తం సీఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం ద్వారా POST GRADUATE / DOCTORAL STUDIESకు అమెరికా, ఆస్ట్రేలియా, లండన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్, సౌత్ కొరియా, సింగపూర్ దేశా లలో చదువుటకు అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి ఎంఏ రషీద్ తెలిపారు. ఆగస్టు 1- 8-2024 నుండి డిసెంబర్ 31-12- 2024 కాలంలో (ఫాల్ సీజన్) అడ్మిషన్ తీసుకున్న అర్హత కలిగిన అభ్యర్థులు www. telanganaepass. cgg.gov.in వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని, ఆన్ లైన్‌లో సమర్పించిన దరఖాస్తు జత పత్రాలు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, నారాయణపేట కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లితండ్రుల వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు ఉండాలని, ఇట్టి పథకం కింద ఎంపిక చేయబడిన ప్రతి విద్యార్థికి స్కాలర్ షిప్, ఆర్థిక సహాయం కింద రు.20 లక్షలు రెండు విడుతలలో చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. ఒక విమాన ప్రయాణ చార్జీలు రు.60 వేలు చెల్లించడం జరుగుతుందన్నారు. దరఖాస్తులు ఆన్ లైన్ తేది.1-12- 2024 నుంచి 31-12- 2024 సా. 5 గంటల వరకు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్ లైన్‌లో సమర్పించిన దరఖాస్తు జత పత్రాలు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, నారాయణపేట కార్యాలయంలో 20- 1-2025లోపు సమర్పించాలని పేర్కొన్నారు. మిగతా వివరాల కోసం జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, నారాయణపేట, కలెక్టరేట్ కాంప్లెక్స్ లో సంప్రదించాలని కోరారు.

వ్యాసరచన పోటీలను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా వనరులు అనే అంశంపై ఆదివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పోటీల్లో విజయం సాధించేలా వారిని ప్రోత్సహించారు. అనంతరం పాఠశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అనిల్ గౌడ్, ఉపాధ్యాయులుఎల్లప్ప మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూర్



ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రమైన ఉట్కూర్‌లోని మండల విద్యా వనరుల కేంద్రంలో 8. 9 .10 తరగతిలో సంబంధించిన విద్యార్థినీ,విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు . మండలంలోని వివిధ గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థినీలు దాదాపు 28 మంది పోటీలలో పాల్గొన్నారు. వారిలో జి చంద్రలేఖ టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ (ఉట్కూర్) మొదటి బహుమతిని, గీత జడ్.పీ.హెచ్.ఎస్ బాలికల (ఊట్కూ ర్) ద్వితీయ బహుమతిని అర్చన జెడ్ పి హెచ్ ఎస్ (చిన్నపొర్ల) మూడో బహుమతిని గెలుచుకోవడం జరిగిందని మండల విద్యాధికారి కే రామచంద్రచారి తెలిపారు.గెలుపొందిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో జరగబోయే పోటీలలో పాల్గొని అక్కడ మండలం నుంచి బహుమతిని పొందవలసిందిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల బృందం , విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - నర్వ

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన బీ. అనూష మొదటి, తేజస్విని రెండవ, టీ ప్రవళిక మూడవ స్థానాలలోనిలిచారు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రధానో పాధ్యాయులు, నర్వ మండల విద్యాధికారి ఎస్ రామకృష్ణ అభినందిస్తూ బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులు ఇలాంటి మరెన్నో పోటీపరీక్షలలో పాల్గొని గెలుపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేష్, మన్యం, ప్రకాష్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర అధ్యక్షుడికి ఘన సన్మానం

నవ తెలంగాణ - ఊట్కూర్



వికలాంగుల రాజ్యాధికార సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిజ్వార్ నగేష్ గౌడ్‌ను మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ఉట్కూర్ గ్రామానికి చెందిన ఆత్మీయ సోదరులు మొట్కూర్ గోపాల్ రెడ్డి మోహన్ రెడ్డి తదితరులు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు . ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన ఉట్కూర్ మండలంలోని బిజ్వార్ గ్రామానికి చెందిన నాగేష్ గౌడ్‌ను వికలాంగుల రాజ్యాధికార సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల హర్షం ప్రకటిస్తూ వికలాంగుల కొరకు తన వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఈ సందర్భంగా నాగేష్ గౌడ్ మాట్లాడుతూ వికలాంగుల కొరకు తన వంతు ఎల్లప్పుడూ సహకారం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. సన్మానించిన వారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రైతు పండుగ విజయవంతం : ఎమ్మెల్యే

• పాల్పంచుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

నవతెలంగాణ - మక్తల్

రైతు పండుగ విజయవంతమైందని, అందుకు సహకరించిన వారికీ మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం మక్తల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన రైతుల పండుగ విజయోత్స వేడుకల్లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మీడియా సమావేశం ఏర్పాటు చేసి రైతుల తరఫున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రూ.25 లక్షల మంది రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల మేరకు.. రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలోనే ఏదైనా రాష్ట్రం ఉందంటే అది తెలంగాణ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. ప్రజా పాలన పజా విజయోత్సవాలలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో మూడు రోజులపాటు జరిగిన రైతు పండుగ ముగింపు కార్యక్రమంలో రైతన్నలు పెద్ద ఎత్తున పాల్గొన్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్గ సహచరులు, సలహాదారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. దాదాపు రూ.18 వేల కోట్ల రూపాయలతో 22 లక్షల రైతు కుటుంబాలకు ఇప్పటికే రుణమాఫీ చేయగా, తాజాగా ఈ వేదిక నుంచి మరో 3,13,897 మంది రైతు కుటుంబాలకు రుణ మాఫీ చేస్తూ అందుకు అవసరమైన రూ.2747.67 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి విడుదల చేశారన్నారు. తాజాగా విడుదల చేసిన నిధులతో రాష్ట్రంలో మొత్తంగా 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల మేరకు రుణమాఫీ జరిగిందని, ఈ నిధులను విడుదల చేయడంతో పాటు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. అలాగే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మహిళా సమాఖ్య కోసం రూ. 255 కోట్లను విడుదల చేశా రని, ప్రజా ప్రభుత్వానికి ఇకనుంచి రైతులే బ్రాండ్ అంబాసిడర్లు అన్నారు. కాళేశ్వరం నుంచి చుక్క నీరు పారనప్పటికీ స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు చరిత్రలో ఎప్పుడూ లేనంతగా, ఏ రాష్ట్రం ఉత్పత్తి చేయనంతగా 66 లక్షల ఎకరాల్లో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి రికార్డు సృష్టించినట్లు తెలిపారు. రైతే రాజు అని ప్రభుత్వం రైతన్నలకు రుణమాఫీ చేయడంతో పాటు వరి వేస్తే ఉరి వేసుకున్నట్టే అన్న పరిస్థితుల నుంచి రికార్డు స్థాయిలో ఉత్పత్తి సాధించడమే కాకుండా ప్రభుత్వం రూ.500 రూపాయల బోనస్ ఇచ్చిన సందర్భంలో రైతు పండుగ చేసుకుంటున్నట్లు తెలిపారు. గ్రీన్ చానెల్లో నిధులు విడుదల చేయించి ఉమ్మడి పాలమూరు జిల్లాలో 20 లక్షల ఎకరాలకు నీళ్లు పారించే బాధ్యత తీసుకుంటామని,



కొడంగల్ రుణం తీర్చుకోవాలని 1300 భూ సేకరణ చేసి పరిశ్రమలు స్థాపించి 25 వేల మంది మహిళలకు, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ప్రయత్నం చేస్తుంటే కొందరు అడ్డుపడుతున్నారన్నారు. రైతు పక్షపాతి అయిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎన్ని అడ్డంకులు వచ్చినా రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని సీఎం చెప్పారన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల్లో మన్నల పొందుతున్న ప్రభుత్వం పట్ల ప్రతిపక్ష పార్టీలు అసూయతో అక్కస్సుతో బురద జల్లుతున్నాయని, దశాబ్ద కాలం పాటు రైతులను పట్టించుకోకుండా వ్యవసాయం దండగ అన్నవాళ్లు రైతుల పట్ల ప్రేమగా నటిస్తున్నారన్నారు. వారి నటనలను రైతులు గమనిస్తున్నారన్నారు. ప్రభుత్వం పై బురదజల్లే పని మానుకొని ప్రాంతానికి అభివృద్ధికి సూచనలు , సలహాలు ఇవ్వాలని ప్రతిపక్ష పార్టీలను కోరారు. మాగనూరు హై స్కూల్ లో జరిగిన మధ్యాహ్నం భోజనంలో జరిగిన అవకతవకలకు కారకులైన వారిని వెంటనే గుర్తించి కుట్రను ఛేదించి దోషులను సమాజం ముందుకు తీసుకొస్తామని అన్నారు.

అసమానతలు లేని విద్య అందించాలి

• టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవేందర్

నవతెలంగాణ - నారాయణపేట

భారతదేశంలో అసమానతలు లేని విద్యను విద్యార్థులకు అందించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవేందర్ అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పీడీఎస్‌యూ) జిల్లా జనరల్ కౌన్సిల్ నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం ఉడ్మల్ గిద్ద గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ కౌన్సిల్‌కు పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎస్.సాయికుమార్ అధ్యక్షత వహించగా టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవేందర్ ప్రారంభించి మాట్లాడుతూ విద్యాలయాలలో విద్యార్థులకు భవిష్యత్ లో ఉపయోగపడే విద్యను అందించాలని ఉన్నోడికి ఒక్క విద్య, లేనోడికి ఒక్క విద్య అని రెండు రకాల విద్య విధానం మన దేశంలో ఉందని అన్నారు. అది సరైనది కాదని అన్నారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం విద్య సంస్థలలో వ్యవస్థను పూర్తిగా కాషాయీకరణ వైపు తీసుకు పోతుందని అన్నారు. పురాణాలే నిజమైన చదువు అని దానినే మరినొక్కి విద్యార్థుల మెదడులలో నింపుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించి ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రిని నియమించలేదని, కనీసం విద్యరంగం పట్ల ఒక్క కమిషన్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశలో నేడు ప్రభుత్వం లేదని అన్నారు. ఉచితాల పేరుతో నే కాలయాపన చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. ఈ కౌన్సిల్ కు పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పీ. రామకృష్ణ ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విద్యా రంగాని విస్మరించి ప్రయివేట్, కార్పొరేట్ విద్య సంస్థలకు కొమ్ముకాస్తుందని అన్నారు. మంత్రులు ఎమ్మెల్యే లకు లక్షలలో జీతాలు ఇస్తూ అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ పేద విద్యార్థులు చదువుకునే బడులను గాలికి వదిలేస్తున్నారని అన్నారు.అనేక రకాలుగా ఇబ్బందుల మధ్య విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ప్రారంభ సూచి కగా పీడీఎస్‌యూ సంస్థ గత బిగి పిడికిలి జెండాను పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎస్.సాయికుమార్ ఆవిష్కరించారు. అనంతరం పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ జార్జిరెడ్డి , జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ , కోలా శంకర్ , శ్రీ పద శ్రీహరి, రంగవల్లి విద్యార్థి అమరవీరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు బీ.భాస్కర్, ప్రధాన కార్యదర్శి అజయ్,జిల్లా సహాయ కార్యదర్శి సంధ్య, గౌస్ ,జిల్లా కోశాధికారి వెంకటేష్, నాయకులు శేఖర్ అజయ్, మహేష్, పుష్పలత, అఖిల, సురేష్, ప్రేమ్ రాజు, సాగర్, అరుణ, వైష్ణవి, నందిని లక్ష్మి, అనిత, అరుణ, రాజు, సురేష్ ,విక్టర్‌లతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్యమే మహాభాగ్యం : డీవైఎస్ఓ

నవతెలంగాణ - నారాయణపేట

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికానున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సంబరాల సందర్భంగా మొదటి రోజు (డిసెంబర్ 1న) జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం గ్రౌండ్‌లో క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కే రన్ ను డీవైఎస్ఓ వెంకటేశ్ ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీవైఎస్ఓ వెంకటేష్ మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకే కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని, శ్రద్ధ వహించాలని, ఇలాంటి రన్స్ పెట్టడం వల్ల ముఖ్యంగా యువత, వయో వృద్ధులకు అత్యంత సహాయకరంగా ఉంటుందన్నారు. ప్రతీ ఒక్కరికి ఉదయం పూట నడక, రన్నింగ్ లాంటివి అవసర మన్నారు. ఈ 2కే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మినీ స్టేడియం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగిన 2 కే రన్‌లో వ్యాయామ ఉపాధ్యాయులు, కళాశాల విద్యార్థులు, వాకర్స్, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. .



రైతు భరోసాకు భరోసా ఏదీ : ఏఐపీకేఎస్

నవతెలంగాణ - నారాయణపేట



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శనివారం మహబూబ్ నగర్ లో రైతు పండుగ సదస్సులో రైతు భరోసా గురించి రైతులకు ఏ భరోసా ఇవ్వలేదని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పూర్తిస్థాయి రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వకుండా రైతు పండుగ ఎలా చేసుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మహబూబ్ నగర్ లో ఏర్పాటు చేసిన రైతు (సదస్సు)పండగ సభకు వచ్చిన ముఖ్యమంత్రి మహబూబ్ నగర్ జిల్లాకు వరాల జల్లు కురిపిస్తాడు అనుకున్న రైతులు, ప్రజల ఆశలను నిరాశ పరిచారన్నారు. సభకు ముఖ్యమంత్రి హాజ రవు తున్నాడు అనగానే రైతులు యాసంగి పెట్టుబడికి డోకా లేదనుకున్నారు. రైతులకు రైతు భరోసా నిధుల విడుదల పై ముఖ్యమంత్రి నోట రైతు భరోసా మాట ఎప్పుడు వస్తుందని ఎదురుచూసిన రైతన్నలు రేవంతన్న నోటా ఆ ప్రకటన రాకపోవడంతో బహిరంగా సభలో ఉన్న రైతులు తీవ్ర నిరాశకు గురైనట్లు తెలిపారు

మాలల సింహగర్జనకు తరలిన నాయకులు



నవ తెలంగాణ - ఊట్కూర్

సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన మాలల సింహ గర్జనకు మండలంలోని బిజ్వార్ గ్రామ మాలలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాల సంఘం మండల కన్వీనర్ హన్మేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదలు పెట్టిన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపి వేయాలని, ఎస్సీ సంక్షేమ ఫలాలు, దళిత బంధు లబ్ధిదారుల జాబితాను కులాల వారీగా విడుదల చేయాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వంలో పెండిం గ్‌లో ఉన్న ఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేస్తూ ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలనే తదితర డిమాండ్ల సాధన కోసం ప్రతి మాల సోదరుడు ఐక్యంగా పోరాడి తమ హక్కులు సాధించుకోవాలని పిలుపు నిచ్చారు. తరలివెళ్లిన వారిలో రాజప్ప, బాబేష్, అశోక్, హనుమంతు, రాములు, గోవింద్ రాజ్ తదితరులు ఉన్నారు.

317 జీవోతో

ఎలాంటి ప్రయోజనం లేదు ..

• రాష్ట్రభాషోపాధ్యాయ జిల్లా అధ్యక్షులు యశ్వంత్

నవతెలంగాణ - నారాయణపేట



ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఉత్తర్వులతో 317 జీవో బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎలాంటి ప్రయోజనం లేదని రాష్ట్ర భాషో పాధ్యాయ సంస్థ (ఎస్ఎల్టిఏ) జిల్లా అధ్యక్షులు యశ్వంత్.ఎల్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ కాంత్‌లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మ్యూచువల్‌కు మరో కసారి అవకాశం ఇచ్చారే తప్పా ఎలాంటి ఉపశమనం 317 జీవో ద్వారా ఉపాధ్యాయులకు ప్రయోజనం దక్కలేదని , స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయుల గురి ంచి ఊసే లేదని , ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్న 317 జీవో బాధితులకు న్యా యం జరిగేలా ఉత్తర్వులు సవరించాలని ఓ సంయుక్త ప్రకటనలో కోరారు.

నారాయణపేట - కొడంగల్

ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - నారాయణపేట



నారాయణపేట - కొడంగల్ ప్రాజెక్ట్ కోసం అనేక సంవత్సరాలుగా పో రాడి సాధించుకున్న ప్రాజెక్టు మంజూరయ్యి టెండర్లు కూడ పూర్తయి నెలలు గడుస్తున్నా ప్రాజెక్ట్ పనులు ఎందుకు చేపట్టడం లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాం గ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రతి మహిళకు రూ. 2,500 రూ, భూమిలేని వ్యవసాయ కూలి కుటుంబాలకు సంవత్సరానికి రూ.12 వేల రూపాయలు ఇస్తామని మోసం చేసిందన్నారు. రైతు భరోసా కిందా ఎకరానికి రూ.15 వేలు చెల్లిస్తామని ఊసెత్తడం లేదన్నారు. పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తామని ప్రచారానికి మాత్రమే పరిమిత మయ్యాయని అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.

ఆల్ ఇండియా లాన్ టెన్నీస్ పోటీల్లో ..

తెలంగాణకు బంగారు పథకం



నవతెలంగాణ - నారాయణపేట

బెంగళూరులో జరిగిన 25 వ ఆల్ ఇండియా నేషనల్ పోలీస్ లాన్ టెన్నీస్ డబుల్స్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుంచి పోటీలో పాల్గొన్న మల్టి జోన్ 1, ఐజీపి చంద్రశేఖర్ రెడ్డి, నారాయణపేట జిల్లా అడిషనల్ ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్‌లు లాన్ టెన్నీస్ ఫైనల్‌లో స్వర్ణ పథకం సాధి ంచారు. 50 ఫ్లేస్‌లో తెలంగాణ జట్టు - ఆంధ్ర ప్రదేశ్ జట్టుతోపోటీలోఫైనల్‌లో విజయం సాధించారు.

ప్రజాసేవకే అంకితం

• ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటా

• ఆర్ఎంపీ డాక్టర్ రాఘువేంద్ర గౌడ్



నవ తెలంగాణ - ఊట్కూర్

గ్రామీణ ప్రాంతాల్లో ఉండి ప్రజలకు తక్కువ ఖర్చులతో ప్రథమ చికిత్స చేయడంలో ముందున్నానని ఊట్కూర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ రాఘవేంద్రగౌడ్ అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి రాత్రి, పగలు అని తేడా లేకుండా డబ్బులకు ఆశించకుండా ఎంత ఇచ్చిన అంత తీసుకొని ప్రథమ చికిత్స చేయటంలో తను ఎప్పుడు ముందుంటన్నానని పేర్కొన్నారు. తమ దగ్గర వస్తున్న ప్రతి ఒక్కరికీ తమకు తోచిన రీతిలో ప్రథమ చికిత్స చేయడం జరుగుతుందని, డెలివరీ అయినా మరి ఏమైనా తమ పరిధిలో లేని చికిత్స కోసం అవసరమైతే తమ దగ్గర వచ్చిన రోగులకు ప్రభుత్వ ఆసుపత్రికి ఎక్కువ శాతం పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీ డాక్టర్లు ఉండడంతో కొంతమేరకు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సేవ చేయటమే తమ బాధ్యతగా భావించి ప్రథమ చికిత్స నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 2011 సంవత్సరం నుంచి ఆర్ఎంపీ డాక్టర్‌గా ప్రథమ చికిత్స లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మూడు సంవత్సరాల పాటు చుట్టుపక్కల గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి ప్రతిమ చికిత్స చేయటం జరిగిందన్నారు. ప్రస్తుతం ఊట్కూ ర్ లో ఆర్.ఎం.పీ డాక్టర్‌గా ఉండి రోగులకు ప్రథమ చికిత్స చేయటం జరుగుతుందన్నారు ప్రభుత్వం తమలాంటి ఆర్ఎంపీ డాక్టర్లకు ప్రథమ చికిత్స పై ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఆర్ఎంపీ డాక్టర్ వృతిలో ఉండి...



ఆర్ఎంపీ డాక్టర్ వృతిలో దాదాపు 13 సంవత్సరాలుగా ఉండి తనకు తోచిన రీతిలో ప్రజాసేవ చేయటమే తమ కర్తవమని ఆర్ఎంపీ డాక్టర్ రాఘవేంద్ర గౌడ్ అన్నారు. ప్రథమ చికిత్స అవసరం ఉందని రాత్రి, పగలు అని తేడా లేకుండా ఎప్పుడు పిలిచిన వారి ముందుండి వారికి ప్రథమ చికిత్స చేయడానికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మంచిగా ఆహారం తీసుకోవాలని, నీరు ఎక్కువగా తాగాలని , ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని , వ్యక్తిగత శుభ్రత పాటించాలని, వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని సూచించడం జరుగుతుందన్నారు.

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంపై ర్యాలీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గద్వాలలోని కృష్ణవేణి చౌరస్తా నుంచి పాత డీఎంహెచ్ఓ కార్యాలయం వరకు వైద్య సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన కల్పించే నినాదాలు చేశారు. ఈ ర్యాలీకి జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ ఎస్.కె సిద్దప్ప జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డీఎల్ఎస్ ఏ కార్యదర్శి గంట కవితా దేవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో ఎయిడ్స్ పరిమితిని తగ్గించుటకు కృషి చేస్తున్న ప్రతి ఒక్క సిబ్బందిని అత్యుత్తమ సేవలు అందించిన ఎన్జీవోలకి హెల్త్ వర్కర్లకి అప్రిసియేషన్ సర్టిఫికెట్స్, మెమెంటోలను డీఎంహెచ్ఓ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్, ఆర్ఎంఓలు అందజేశారు. ప్రతి విభాగం నుంచి వారు చేస్తున్న సర్వీస్‌లపై వైద్యాధికారులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రాజు, డాక్టర్ నవీన్ కుమార్ రెడ్డి, జిల్లా ఆస్పత్రి వైద్యాధికారులు , మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వినోద్, డాక్టర్ ప్రియాంక , సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ టీ. ఇందిర, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్. మాధుర్య తదితరులు పాల్గొన్నారు..

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండలంలోని ఓబులోనిపల్లి గ్రామానికి చెందిన సంధ్యకి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.33,500వేల చెక్కును గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, నాయకులు నాగన్న , సతీష్, చంద్రశేఖర్, నర్సింహులు , భగీరథ , వంశీ , నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

- బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రం లోని వీరాపురం దగ్గర ఉన్న టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలుర స్కూల్, కాలేజీ ని బీ ఆర్ ఎస్ వీ జిల్లా కోఆర్డినేటర్, గురుకులాల బాట జిల్లా ఇన్‌చార్జీ కురువ పల్లయ్య ఆధ్వర్యంలో సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గురుకుల పాఠశాల అద్దె భవనంలో కొనసాగుతుందన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సరిపడా రూంలు లేక క్లాస్ రూమ్ లలోనే పడుకోవడం జరుగుతుందన్నారు. ఇక్కడ మంచినీటి వసతికి సంబంధించి ఫిల్టర్ వాటర్ లేదని, డైరెక్ట్ గా మిషన్ భగీరథ నీళ్ల తాగుతున్నారని అన్నారు. బాత్రూంలలోని ట్యాప్‌లలో నీళ్ల రా వడం లేదని, బకెట్లతో నీళ్ల తీసుకుపోయి బాత్రూంలో కూర్చుంటున్నారని. బా త్రూంలో దుర్వాసన వస్తుందన్నారు. అన్నం కూడా దొడ్డు బియ్యం అన్నం వండి పెడుతున్నారన్నారు. కూరగాయలు కూడా కుళ్ళిపోయి ఉన్నవి.. పల్లీలు కూడా చాలా నాసిరకంగా ఉన్నాయన్నారు. నాసిరకమైన సరుకులు వస్తు న్నా యని. ఇంతవరకు పిల్లలకి బూట్లు రాలేదన్నారు. డ్రైనేజీ ఓవర్ ఫ్లో అయి సరిగా లేకపోవటంతో ఇబ్బంది ఉందన్నారు. రెండు నెలల కాస్మోటిక్ చార్జీలు ఇవ్వలేదన్నారు. మొత్తం 574 విద్యార్థులు ఉన్నారన్నారు. ఇక్కడికి వచ్చిన తల్లిదండ్రులతో మాట్లాడితే కొంత వాటర్ ప్రాబ్లెమ్ వలన విద్యార్థుల ముఖా లపైన గుల్లలు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ వీ నాయకులు మాజ్, మాధవ్, భువనచంద్ర, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానం





నవతెలంగాణ - గట్టు

ఆదివారం అమావాస్య సందర్భంగా మాచర్ల గ్రామానికి చెందిన మెడికల్ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయం, రామలింగేశ్వర ఆలయాల్లో స్వామివార్లకు ఉదయం 5 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అలంకరించారు.పాలాభిషేకం నిర్వహించి శివ స్వాములకుతోపాటు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధరూర్

ఆదివారం అమావాస్య కావడంతో పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. కేటీదొడ్డి మండలంలోని వివిధ గ్రామాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దఎత్తున బారులు తీరారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని సద్దలోనిపల్లి గ్రామంలో స్వయంభు క్రిష్ణస్వామి దేవస్థాలో శనివారం, అమావాస్య సందర్భంగా దేవాలయ సన్నిధానంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు అవుతారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవస్థాన ఈవో పురేందర్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. అన్నదాత సద్దాలోనిపల్లి గ్రామవాసి బంట్రోతు లవన్న (మురళి)తండ్రి బంట్రోతు తిమ్మాయ స్వామివారికి ఇచ్చిన ముక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ స్వామి పూజ అర్చకులు, పూజారి కృష్ణయ్య , పూజారి పాండురంగ స్వామి, అన్నదాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత



నవతెలంగాణ - మల్దకల్

మండలం ఎల్కూరు , గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామానికి చెందిన మున్నెన్న ఆరోగ్య నిత్య వైద్య సేవలకు సీఎం సహాయ నిధికింద మంజూరైన ఎల్ఓసీ రూ. 60.000/-ల చెక్కును జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ , మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్‌తో కలిసి లబ్దిదాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్వాల రాజశేఖరరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, పెదొడ్డి రామకృష్ణ,ఎల్కూర్ తిమ్మప్ప, డీటీడీసీ నర్సింహులు, ఆనంద్ గౌడ్, కుర్వ శ్రీనివాసులు, చింతలకుంట గోవర్ధన్, గోపాల్ వర్మ జంగం శేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి : సీఐటీయూ

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ. వెంకటస్వామి, వీ.వీ నరసింహ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ వెంకటస్వామి, వీ.వీ నరసింహ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను కాలరాస్తూ, పోరాటాల పైన నిర్బంధాలు విధించిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కనీస వేతనం,ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కారం అవుతాయని భావించారన్నారు. ఇప్పటికే పారిశుద్ధ్య కార్మికులకు నెలనెల జీతాలు వచ్చే పరిస్థితి లేదని, కనీస వేతనమిస్తామని, పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం ఉద్యోగ భద్రత పెన్షన్ రిటైర్మెంట్ సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వం ఆదిశగా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికే అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ , కనీస వేతనం అమలు కావడం లేదని, ఆశాలకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి తదితర సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు, సామాజిక భద్రత లేదని, భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఉన్న సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని అన్నారు. జిల్లాలో గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు సక్రమంగా వేతనాలు చెల్లించడం లేదనియ వాపోయారు. దీంతో కార్మికులు అప్పులు చేసి తమ కుటుంబాలను పోషించు కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ,సహాయ కార్యదర్శి ఏమేలమ్మ, జిల్లా కమిటీ సభ్యులు కుమార్, లక్ష్మన్న, ఆటో నరసింహ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి పాలమూరు ప్రజల బాధలు పట్టవు

- బీఆర్ఎస్ నాయకుడు బాసు హనుమంతు నాయుడు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలమూరు జిల్లా ప్రజల బాధలు పట్టవని బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు ఎద్దేవా చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి జరగాలంటే రైతులు నష్టపోవాలని చెబుతున్నానని చెప్పి పాలమూరు సభ సాక్షిగా ఏ రైతులను బెదిరిస్తున్నావు. పాలమూరు బిడ్డగా ఇది నీకు న్యాయమా? అన్నారు. రైతు పండుగ పేరుతో కొడంగల్‌లో భూములు ఇవ్వకుండా గిరిజన రైతులు ఎదురు తిరిగినందుకు రాష్ట్రంలోని రైతులను బెదిరించేందుకు ఈ సభ పెట్టినట్లుందని అన్నారు.కేసీఆర్ ఆధ్వర్యంలో నడిగడ్డలో పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ చేసి నడిగడ్డలో ప్రతి ఎకరాకు సాగునీరందించి సస్యశ్యామలం చేశారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఏడాది పాలనలో నడిగడ్డ ప్రాజెక్టులపైన ధ్యాస పెట్టిండా అని ప్రశ్నించారు. రైతు పండగ సభలో పాలమూరు తపన, పాలమూరు ధ్యాస, పాలమూరు వేదన ఎక్కడా నీలో ప్రజలకు కనిపించ లేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రసంగం చూస్తే రైతుల పట్ల ప్రేమకంటే.. గిరిజనుల నుంచి భూసేకరణ చేయడంలో ఘోరంగా విఫలమయ్యామనే ఆవేదనే కనిపించిందని కౌంటర్ ఇచ్చారు. 'ఒకసారి ఫార్మాసిటీ అని గెజిట్ ఇచ్చి బీఆర్ఎస్ పోరాటంతో వెనక్కి తగ్గి ఇప్పుడు పారిశ్రామిక కారిడార్ అని ప్రచారం చేస్తున్నావు. ఎటు వాటమైతే అటు మాట్లా డటం నీకే చెల్లింది' అంటూ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాములు, నాయకులు తిరుమలేష్, గంజిపేట రాజు, ముని మౌర్య, ఎండి.మాజ్, తిమ్మప్ప గౌడ్,గంగాధర్, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు..

నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలి

- పీఆర్‌టీయూ టీఎస్ మండలశాఖ

నవతెలంగాణ - ధరూర్

ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం కేటీదొడ్డి మండల కేంద్రంలోని పాఠశాల ఆవరణలో ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో మధ్యాహ్న భోజనంలో జరుగుతున్న వరుస సంఘటనల దృష్ట్యా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ప్రభుత్వ పాఠశాలలకు పురుగులు లేని నాణ్యమైన సన్నబియ్యాన్ని సరఫరా చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం పథకం నిర్వహించే ఏజెన్సీలకు ప్రతినెల మొదటి వారంలో బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు ఎస్. విజయభాస్కర్, ఉమా మహేశ్వర్, సురేందర్, మోహన,మురళి, ఆంజనేయులు, తన్వీర్ అహమ్మద్ , శంకర్, సాయన్న, పాంటన్న , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వరిబాయి జయంతి



నవతెలంగాణ - గట్టు

మండలం మాచర్ల గ్రామంలో ఆదివారం ఈశ్వరిబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. కొమ్ముల ప్రవీణ్ రాజ్ మాట్లాడుతూ ఈ తెలుగు నేలపై మగువల తెగువకు నిలువుటద్దంలా నిలిచిన వీరనారి ఈశ్వరీబాయి, డా.బీ.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ఆఖరి శ్వాసవరకు అలుపెరగకుండా పోరాడిన పోరు కెరటం అని, ఈశ్వరీబాయి అంటే మామూలు వ్యక్తి కాదు మహాశక్తి అని, అతి సామాన్యమైన కుటుంబంలో పుట్టి జీవితాన్ని అత్యున్నతంగా, అసామాన్యంగా మలుచుకున్న మహోన్నత శిఖరం అన్నారు. ఈశ్వరీబాయి 1918 వ సంవత్సరం డిసెంబర్ 1వ తేదీన సికింద్రాబాద్లోని చిలకలగూడ ప్రాంతంలో, అతి సామాన్య మాల కులానికి చెందిన బల్లెపు బలరామస్వామి, రాములమ్మ దంపతులకు జన్మించారన్నారు. ఎందరో మహనీయుల పరంపర నుంచి ఈశ్వరిబాయి వరకు దళిత ఉద్యమం అంచెలంచెలుగా అప్రతిహతంగా కొనసాగుతూ వచ్చిందన్నారు. 'హరించివేయబడ్డ హక్కుల్ని బిక్షమెత్తిగాని, ప్రాధేయపడిగాని సాధించలేం అని, అలుపెరుగని నిరంతర పోరాటాల ద్వారానే సాధించగలం' అని బి.ఆర్. అంబేద్కర్ చెప్పిన మాటల్ని నరనరాన జీర్ణించుకున్న ఆమె ఏనాడు కూడా యాచించటం, అభ్యర్థించటం లేక పొగడటం, దీనంగా ప్రార్థించడం చేయలేదని, అత్యంత ధైర్య సాహసాలతో పోరాడారని పేర్కొన్నారు.బలహీనులుగా ఉన్నంతకాలం మనల్ని ఎవరూ పట్టించుకోరని అందరూ ధైర్యంగా ముందుకు రావాలని అన్నారు. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సమయంలో ఆమె అలుపెరగకుండా ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. చెన్నారెడ్డి నా య కత్వంలో ఏర్పడిన తెలంగాణ ప్రజా సమితికి వైస్ ప్రెసిడెంట్‌గా వ్యవహరిస్తూ తెలంగాణ ప్రజానీకానికి వివిధరంగాల్లో జరుగుతున్న అన్యాయాలను అధ్యయనం చేయడానికి తెలంగాణ పది జిల్లాల్లో విస్తృతంగా పర్యటించారని అన్నారు. ప్రధాన నాయకత్వం మొత్తం జైలు పాలయినపుడు ఉద్య మాన్ని సజీవంగా నిలబెట్టిన నిజమైన తెలంగాణ తల్లి ఈశ్వరీబాయి అన్నారు.తెలంగాణ ఉద్యమాన్ని పోలీస్ లాఠీ దెబ్బ లతో, తుపాకీ తూటాలతో అతి క్రూరంగా అణచివేయడం అప్రజాస్వామికమని, ఆంధ్ర పాలకులపై అసెంబ్లీ వేదికగా నిప్పులు చెరిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఏసన్న ,తిరుమలేష్, కొమ్ముల ఇసాక్, సతీష్, విజయ్ కు మార్, నాగప్ప, రవి, లాజారు, ఆనందు తదితరులు పాల్గొన్నారు.

ఆదిశిలా క్షేత్రంలో..

శ్రీనివాస కళ్యాణం ,హరికథ గానం

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా ఆదివారం శ్రీనివాస కళ్యాణం,హరికథ గానం గావించారు. కథ గాయకుడు ఆంజ నేయులు, హార్మోనిస్ట్ సుధాకర్, తబలిస్ట్ జడలయ్య చేశారు. వివిధ ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచి క్యూలైన్లు భక్తులు నిలబడి స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. ధర్మదాయ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లను భక్తులకు ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని గద్వాల కాకతీయ టెక్నో స్కూల్ వారు నిర్వహించగా రాత్రి భక్తులకు శాంతినగర్ శివ శివాని స్కూల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వ్యవస్థాపకులు శ్రీకృష్ణ మాన్యపట్వారి ప్రహ్లాద రావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి సత్య చంద్రారెడ్డి,చంద్రశేఖర రావు ఆలయ అర్చకులు ప్రధాన అర్చకులు జోషి మధుసూదనాచార్యులు, రమేష్ ఆచార్యులు,రవి చార్యులు వాల్మీకిపూజారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు విజయవంతం

నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండలం కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో విద్యాశాఖ తెలంగాణ అధికారి ఆదేశాల మేరకు.. "ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాల సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆదివారం వివిధ పాఠశాలల నుంచి 6 ఆరవ తరగతి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు వ్యాసరచన పోటీలను ధరూర్ జెడ్పీహెచ్ఎస్‌లోమండల విద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జే. శివాని కేజీబీవీ, జై .అనిల్ జెడ్ పీహెచ్ ఎస్, మార్లబీడ పీ ఐశ్వర్య ధరూరు మండల విద్యా ర్థులకు విద్యాధికారి పి.రవీంద్ర బాబు, ప్రధానో పాధ్యాయులు పీ.ప్రతాపరెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు , విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సురేష్ మాట్లాడుతూ డైరెక్టర్ పాఠశాల విద్య తెలంగాణ వారి ఆదేశాల మేరకు.. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు (01 తెలంగాణ రైసింగ్) లో భాగంగా మండల స్థాయి వ్యాస రచన పోటీ పునరుద్ధరింపదగిన వనరులు అనే అంశంపై నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా విద్యాలయం విద్యా ర్థులు , విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా కే.ఏ జ్యోతి, పద్మ వ్యవహరించారు. ఈ పోటీలో మొదటి బహుమతి కె.మంజుల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్, రెండవ బహుమతి దివ్య కేజీబీవీ మల్దకల్, మూడవ బహుమతి రవి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల అమరవాయి విద్యార్థులు గెలుపొందారు. వీరితో పాటు ఈ కార్యక్రమములో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రం, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మా ట్లాడుతూ ప్రజాపాలన ప్రజావిజయోత్సవాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసే ప్రక్రియలో భాగంగా పునరుద్ధరించ దగిన వనరులు అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వాహించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలలో తప్పని సరిగా పాల్గొనాలన్నారు.



ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గట్టు

మండలంలోని యూపీఎస్సీ , ఎంపీహెచ్డబ్ల్యూహెచ్ పాఠశాలలలోని 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు పునరుత్పాదక ఇందన వనరులు అనే అంశంపై మండల స్థాయి వ్యాసరచన పోటీలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి మొత్తం 28 మంది విద్యార్థులు వ్యాస రచన పోటీల్లో పాల్గొన్నారు. మండల స్థాయి విజేతలుగా జడ్.పీ.హెచ్.ఎస్ గట్టు పాఠశాల విద్యార్థి కే స్పందన, ద్వితీయ కేజీబీవీపీ పాఠశాల గట్టు బీ తులసి, తృతీయ బహుమతికి కేజీబీవి గట్టు రమ్యలు నిలిచారు. వీరికి ఎంఈఓ నల్లారెడ్డి ప్రశంసా పత్రంతో పాటు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో నరసింహులు గౌడ్, రమేష్ , రేణుక తదితరులు పాల్గొన్నారు.



